**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 18-02-2025 | సంపుటి : 11 | సంచిక : 40 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రివర్యులకు ఆహ్వానం



శ్రీశైలం(విజయ సారథి):శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 19 నుండి మార్చి వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రివారి నివాసంలో ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబునాయుడు ని కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డారాజశేఖరరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు ముఖ్యమంత్రి ని కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం తరుపున ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో ముఖ్య మంత్రివర్యులకు వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామి అమ్మవార్ల జ్ఞాపిక అందజేయడం జరిగింది.

# ఉమ్మడిగా కృషి చేస్తేనే గెలుపు

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి**

**కూటమి నేతలకు చంద్రబాబు సూచనలు**

అమరావతి,ఫిబ్రవరి17: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లలో ఉమ్మడిగా నాయకులు పనిచేయాలని సిం చంద్బాబు కూటమి నేతలకు సూచించారు. దీనికి ఎక్కువ సమయం లేదని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఎన్నికా పరీక్ష లాంటిదేనని కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో మాటల్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టెలిగ్రాం బాట్‌లో క్యాంపెయినింగ్ వివరాలు నమోదు చేయని వారి పేర్లు చదివి వినిపించారు. వివరాల్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. 'ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రోజూ పనిచేస్తున్నాం. వ్యవస్థల్ని గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమం ప్రారంభించాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రూ.ఏడు లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. నైపుణ్యాభివృద్ధికి స్కిల్ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. గత



ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిల్ని చెల్లిస్తున్నాం. వీటన్నింటినీ ప్రజలకు తెలియజేయండి. సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దానికంటే ఎక్కువ మెజారిటీ రావాలి' అని చంద్రబాబు అన్నారు.

# జీబీఎస్ వ్యాధిపై ఆందోళన అవసరం లేదు

**అందుబాటులో వ్యాధికి అవసరమైన ఔషధాలు**

**ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**



అమరావతి,ఫిబ్రవరి17 గులియన్ బారీ–సిండ్రోమ్ జీబీఎస్ వ్యాధిపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో జీబీఎస్ బాధితులకు అందించేం దుకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు ఉన్నాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ వ్యాధి సోకినా 85 శాతం చికిత్స అవసరం లేకుండా తగ్గిపోతుంది. 15 శాతం మాత్రం ఇంజెక్షన్లు ఇవ్వాల్సిన అవసరం వస్తుందని అన్నారు. దీనివ్యాప్తిపై ఆందోళన కలుగుతున్న వేళ ఆయన అధికారులతో సమీక్షించారు. అనంతరం సచివాలయంలో ఆయన ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జీబీఎస్ రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. జీబీఎస్ రోగులకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. చికిత్స తీసుకోకుండానే చాలావరకు వ్యాధి తగ్గిపోతుందని చెప్పారు. రాష్ట్రంలో 43 జీబీఎస్ కేసులు నమోదు కాగా.. ప్రస్తుతం 17 మంది చికిత్స పొందుతున్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి మొత్తం రోగుల పూర్వాపరాలను పరిశీలించి.. ఈ వ్యాధి సోకడానికి కారణాలు, దారితీసే పరిస్థితులను గుర్తించాలని వైద్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించామని అన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులపై సమీక్షిస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజెక్షన్లు సరఫరా చేస్తున్నాం. అనంతపురం, గుంటూరు, కడప, కాకినాడ, రాజమహేంద్రవరం, విశాఖ జీజీహెచ్‌లలో 749 ఇంజెక్షన్లు ఉన్నాయి. అదనంగా మరో 469 ఇంజెక్షన్లు ఉన్నాయి. వీటిలో 425 ఇంజెక్షన్లను లభ్యత లేని ఇతర జీజీహెచ్‌లకు తరలిస్తున్నాం. అవసరం మేరకు అదనంగా ఈ ఇంజెక్షన్లను కొనుగోలు చేస్తాం. ఈ వ్యాధి బారిన పడినవారికి చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఒక్కో ఇంజెక్షన్ ధర రూ.20వేలు చొప్పున ఉంటుంది. అలాంటివి రోజుకు ఐదు ఇంజెక్షన్లు ఇవ్వాలి.

# శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి వంగలపూడి అనిత

**టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడితో హోంమంత్రి సమావేశం**

**ఉపమాక ఆలయ అభివృద్ధికి సహకరించాలి**

**హోంమంత్రి అనితచారిత్రాత్మక ఆలయాన్ని సందర్శించాలని టీటీడీ ఛైర్మన్ కు ఆహ్వానం**



తిరుమల(విజయసారథి): తిరుమల శ్రీవారిని హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు హోంమంత్రికి స్వాగతం పలికి.. దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ఆశీర్వచనం చేసి.. ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు హోంమంత్రి పేర్కొన్నారు. రథసప్తమి, బ్రహ్మోత్సవాల లాగే శివరాత్రి ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఉపమాక ఆలయ అభివృద్ధికి సహకరించాలి: హోంమంత్రి అనితశ్రీవారి దర్శనానంతరం ఛైర్మన్ కార్యాలయంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుతో హోంమంత్రి అనిత సమావేశం అయ్యారు. తన సొంత నియోజకవర్గం పాయకరావుపేటలోని చారిత్రాత్మక ఉపమాక వెంకన్నస్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలని ఛైర్మన్ బీఆర్ నాయుడిని హోంమంత్రి అనిత కోరారు. 2017లో ఆలయాన్ని టీటీడీకి అప్పగించినా.. ఇప్పటి వరకు అభివృద్ధికి నిధులు కేటాయించలేదని హోంమంత్రి ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ అభివృద్ధికి నాడు సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ గత ప్రభుత్వ హయాంలో ఆలయం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించమని టీటీడీ ఛైర్మన్‌ను కోరినట్లు హోంమంత్రి తెలిపారు. ఉపమాక క్షేత్ర అభివృద్ధి కోసం గతంలో టీటీడీ ఈవో శ్యామలరావుకు కూడా హోంంత్రి వినతి పత్రం సమర్పించారు. హోంమంత్రి అనిత విజ్ఞప్తిపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఉపమాక ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. టీటీడీ చీఫ్ ఇంజినీర్‌ను పిలిపించి అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక సిద్ధం చేయమని ఆదేశించారు. ఈ విషయాన్ని హోంమంత్రి అనిత మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఆగమశాస్త్రం మేరకు ఆలయంపై నుంచి విమానాలు వెళ్లకూడదు. తరుచుగా విమానాలు వెళ్లడంపై విచారణ జరిపిస్తున్నాం. నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం' అని హోంమంత్రి అనిత తెలిపారు. ఉపమాక ఆలయాన్ని దర్శించాలని టీటీడీ ఛైర్మన్ ను ఆహ్వానించాం : హోంమంత్రిరాబోయే మార్చి 10వ తేదీన ఉపమాక వెంకన్నస్వామి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్న నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్ ఆలయాన్ని సందర్శించాలని కోరారు. లక్షన్నర మందికి పైగా భక్తులు ఉత్సవాలకు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపమాకలో స్వామి సన్నిధిలో 20 రోజులపాటు జరిగే జాతరలో అమ్మే మసాలదినుసుల ప్రత్యేకత గురించి టీటీడీ ఛైర్మన్ కు హోంమంత్రి వివరించారు. మసాలాదినుసులు రోజువారీ ఆహారంలో వినియోగించుకోవడం వలన అనారోగ్యం దరిచేరదని స్థానిక ప్రజల నమ్మకమని పేర్కొన్నారు. ఉపమాక క్షేత్రంలో రాత్రులు శ్రీవారు అక్కడే సేదతీరుతారని ప్రశస్తిగా చెప్పుకుంటారన్నారు. దేశంలో ప్రతి రోజూ వెంకన్నస్వామిని అభిషేకించే ఆలయం ఉపమాక ఒక్కటే అని ఆలయ విశిష్ఠతను తెలిపారు. నిత్యం ఉత్తర ద్వార దర్శనం జరిగే ఆలయం కూడా ఉపమాకే అన్నారు. నారదమహాముని చేతుల మీదుగా ఆలయం ప్రారంభించబడినట్లు పురాణాలు చెబుతున్నాయని హోంమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు కూడా పాల్గొన్నారు.

# కుంభమేళాలో మంత్రి లోకేశ్ దంపతుల పుణ్యస్నానాలు

**తర్పణాలు వదిలి, వస్త్రాలు దానం చేసిన లోకేశ్**



ప్రయాగరాజ్,ఫిబ్రవరి17 కుంభమేళాలో మంత్రి లోకేశ్ దంపతుల పుణ్యస్నానాలు చేశారు.తర్పణాలు వదిలి, వస్త్రాలు దానం చేసారు. కుంభమేళా ముగింపు దశకు వస్తున్న క్రమంలో వీరు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుని వేకువ జామునే స్నానాలు ఆచరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రధాని మోదీ నుంచి వీఐపీలు, ప్రముఖులు, సామాన్య ప్రజలు ఇలా ఎంతో మంది పుణ్యస్నానాలు చేశారు. తాజాగా ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు కూడా మహాకుంభమేళాలో పాల్గొన్నారు.

# తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్

**చంద్రబాబు సహా మహారాష్ట్ర, గోవా సిఎంల హాజరు**

**మూడు రోజులపాటు జరగనున్న కార్యక్రమం**

తిరుపతి,ఫిబ్రవరి17: ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మూడు రాష్ట్రాల సీఎంలు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుతో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కన్వెన్షన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ హార్దిక అభినందనలు తెలుపుతూ రాసిన లేఖను నిర్వాహకులు చదివి వినిపించారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, గోవా సీఎం



ప్రమోద్ సావంత్ పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు జరగనున్నాయి. టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యోదయ ప్రతిష్టాన్ సహకారంతో తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ దేవాలయాల సమావేశ ఎక్స్‌పో కొనసాగనుంది. దేవాలయాల నిర్వహణలో ఉత్తమ పద్ధతులను తెలియజేసే ఈ ప్రత్యేక జ్ఞాన పంచన కార్యక్రమంలో నిపుణుల నేతృత్వంలో చర్చలు, ప్రదర్శనలు, వర్క్‌షాపులు, మాస్టర్‌క్లాసులు– టెంపుల్ టాక్స్ జరుగనున్నాయి. 58 దేశాల నుంచి హిందూ, సిక్కు, బౌద్ధ, జైన మతాల భక్తి సంస్థల ప్రతినిధులు పలువురు పాల్గొంటారు. ఎ౯అచీ ద్వారా 58 దేశాల్లో 1,581 దేవాలయాలను ఒకే వేదికపై అనుసంధానించడం ఈ కార్యక్రమం ద్వారా చేపట్టనున్నారు.

# బీఏఎస్ఎల్పీ పరీక్షా తేదీల ఖరారు



హైదరాబాద్ :ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బ్యాచిలర్ ఆఫ్ ఆడియో అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పేథాలజీ (బీఏఎస్ఎల్పీ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.బీఏఎస్ఎల్పీ మొదటి, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షలను వచ్చే నెల 1వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

# సంపాదకీయం

మంగళవారం 18-02-2025

## అవినీతి అంతం ఎప్పుడు

ప్రపంచంలోని అత్యంత అవినీతి దేశాల జాబితాను ప్రతి సంవత్సరం "ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ "విడుదల చేస్తుంది. ఈ సంస్థ అంతర్జాతీయంగా అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తోంది.అవినీతి సూచిక 2024(కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ (అఖఎ))ను విడుదల చేసింది. ప్రభుత్వ రంగంలో అవినీతి ఎంతవరకు ఉందో సంబంధిత నిపుణులు, వ్యాపారవేత్తలు అంచనా వేస్తారు. దాని ఆధారంగా దేశాలకు స్కోరును ఇస్తారు. ఆ స్కోర్ ఆధారంగా ఈ సూచికను రూపొందిస్తారు. ప్రపంచవ్యాప్తంగా అవినీతి ఒక తీవ్రమైన, ప్రమాదకరమైన సమస్యగా కొనసాగుతున్నట్లు ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ పేర్కొంది. మొత్తం 180 దేశాలకు ర్యాంకులు కేటాయించిన ఈ సూచికలో.. 0 నుంచి 100 వరకు స్కోర్లు ఉంటాయి. ఆ స్కోరు ఆధారంగా ర్యాంకు కేటాయించబడుతుంది. ప్రభుత్వ రంగంలో చోటుచేసుకున్న అవినీతి ఆధారంగా సీపీఐ అవినీతి స్థాయిని సున్నా(అత్యంత అవినీతి) నుంచి 100(అస్సలు అవినీతి లేనిది) స్కోరు ఇచ్చింది.అయితే ఇందులో ఎక్కువ, తక్కువ అవినీతి జరిగే దేశాలు ఉన్నాయి. 2024 సంవత్సరానికి కరప్షన్ ప్రిప్సిటివ్ ఇండెక్స్ ప్రకారం.. డెన్మార్క్ ప్రపంచంలోనే అతి తక్కువ అవినీతి దేశంగా నిలిచింది. తరువాత ఫిన్లాండ్, సింగపూర్, న్యూజిలాండ్ దేశాలు ఉన్నాయి. ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదిక భారతదేశాన్ని 96వ స్థానంలో నిలిపింది. గత సంవత్సరం ర్యాంక్ కంటే మూడు స్థానాలు వెనుకబడి ఉంది.నిపుణులు, వ్యాపారవేత్తల ప్రకారం.. ప్రభుత్వ రంగ అవినీతి స్థాయిలను బట్టి ఈ సూచిక 180 దేశాలు, భూభాగాలను ర్యాంక్ చేస్తుంది. జీరో నుండి 100 వరకు స్కేల్‌ను ఉపయోగిస్తుంది. ఇక్కడ "జీరో" అనేది అత్యంత అవినీతి, "100" ఉంటే ఎలాంటి అవినీతి లేదని అర్థం. 2024 నివేదిక ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలో అవినీతి ప్రమాదకరమైన సమస్య అని హైలైట్ చేసింది. కానీ చాలా దేశాలలో మంచి కోసం మార్పు జరుగుతోంది.కరెప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్‌లో ఇండియా కేవలం 39 పాయింట్లు మాత్రమే సాధించింది. దీంతో అవినీతి అవగాహన సూచికలో భారత్ 93వ స్థానంలో నిలిచింది. ఇంతకు ముందుకూడా భారత్ ఇదే స్థానాల్లో ఉంది. 2022కి, 2023కి ఇండియాలో అవినీతిలో పెద్దగా ఏమీ మారలేదని నివేదిక చెబుతోంది. 2023లో భారతదేశం ర్యాంక్ 93గా ఉంది. భారతదేశ పొరుగు దేశాలలో, పాకిస్తాన్ (135), శ్రీలంక (121) వాటి తక్కువ ర్యాంకింగ్‌లతో ఇబ్బంది పడుతుండగా, బంగ్లాదేశ్ 149 వద్ద మరింత వెనుకబడి ఉంది. ఈ ర్యాంకింగ్‌లో చైనా 76వ స్థానంలో ఉంది. అమెరికా, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యాల నుంచి రష్యా, వెనిజులా వంటి నిరంకుశ దేశాల వరకు అనేక దేశాలు దశాబ్దానికి పైగా అత్యంత దారుణమైన ర్యాంకింగ్‌ను ఎదుర్కొన్నాయి.అమెరికా 69 పాయింట్ల నుండి 65కి పడిపోయి, గతంలో 24వ స్థానంలో నుంచి 28వ స్థానానికి చేరుకుంది. ఇతర పాశ్చాత్య దేశాలలో ఫ్రాన్స్ నాలుగు పాయింట్లు దిగజారి 67కి చేరుకోగా, జర్మనీ మూడు పాయింట్లు దిగజారి 75కి, మూడు స్థానాలు దిగజారిన కెనడాతో సమానంగా ఉంది.అవినీతి అంటే లంచం ఇవ్వడమే కాదు. ఈ సూచికను రూపొందించేటప్పుడు చాలా విషయాలు అవినీతిలో భాగంగా పరిగణిస్తారు. సీపీఐ ఇండెక్స్ 2024 ప్రకారం భారతదేశం 38 స్కోరుతో 96 స్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే భారత్ లో అవినీతి పెరిగినట్లు ఈ సూచి ప్రకారం తెలుస్తోంది. గతేడాది భారత్ 39 స్కోరుతో 93వ స్థానంలో నిలవగా.. ఈ సారి మూడు స్థానాలు దిగజారి 96కు చేరింది. భారతదేశం 2023లో 39, 2022లో 40 స్కోరును పొందింది. గత 10 సంవత్సరాల భారత గణాంకాలను పోలిస్తే దేశంలో అవినీతి పెరిగిపోయింది. 2014లో భారత్ 85వ స్థానంలో ఉండగా.. పదేళ్లలో భారత్ 11 స్థానాలు దిగజారి 96వ స్థానానికి చేరుకుంది.సీపీఐ ఇండెక్స్ 2023 నివేదికలో భారతదేశం 39 స్కోరుతో 93వ స్థానంలో నిలిచింది. ఓవరాల్‌గా చూసుకుంటే భారత్ స్థానంలో ఎలాంటి మార్పు లేదని నివేదిక తెలిపింది. 2022లో ఇండియా ఓవరాల్ స్కోర్ 40 కాగా, 85వ ర్యాంకులో ఉంది. పాకిస్థాన్ 29, శ్రీలంక 34 ర్యాంకులతో ఉన్నాయి. ప్రపంచబ్యాంక్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం, ప్రైవేట్ రిస్క్, కన్సెల్టింగ్ కంపెనీలు, థింక్ ట్యాంకులు సహా మరో 13 ఇతర వనరుల నుంచి డేటాను సేకరించి ట్రాన్స్‌పరెన్స్ ఇంటర్నేషనల్ ఈ నివేదికను విడుదల చేసింది.భారత పొరుగు దేశాలలో చైనా 43 పాయింట్లతో 76వ స్థానంలో నిలిచింది. పాకిస్థాన్ 2023లో 133వ స్థానంలో ఉండగా.. తాజా సూచికలో దాని ర్యాంకింగ్ 2 పాయింట్లు తగ్గి 135కి చేరుకుంది. పాకిస్థాన్ 2024లో కేవలం 27 పాయింట్లు మాత్రమే సాధించింది. గతేడాది పాకిస్థాన్ పాయింట్లు 29 మాత్రమే. శ్రీలంక ర్యాంకింగ్ 121వ స్థానంలో ఉండగా.. బంగ్లాదేశ్ లో కూడా అవినీతి పెరిగి 149వ స్థానానికి చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పనిచేయడంలో అవినీతి ఒక ప్రధాన అడ్డంకిగా మారుతోందని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ పేర్కొంది. రికార్డు స్థాయిలో గ్లోబల్ వార్మింగ్, ఆకస్మిక వాతావరణ మార్పులు, ప్రజాస్వామ్యంలో క్షీణత, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పు నాయకత్వంలో క్షీణత ఉన్నాయి. ఈ పరిస్థితిలో ప్రపంచం వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లలేకపోతోంది. అవినీతి ఆ పోరాటాన్ని మరింత కష్టతరం చేస్తోంది.ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ కార్యాలయాల వ్యక్తిగత వినియోగం, ప్రభుత్వ రంగంలో పెరుగుతున్న అవినీతి, ప్రభుత్వ రంగంలో అవినీతిని ప్రోత్సహించే నిబంధనలను అమలు చేయడం, సివిల్ సర్వీస్‌లో బంధువుల నియామకం, అవినీతి కేసుల నమోదు, అలాగే సంబంధిత వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఇలా ఎన్నో రకాల విషయాలను పరిగణలోకి తీసుకుని జాబితాను తయారు చేసి విడుదల చేస్తారు

# కట్నం కోసం కోడలికి హెచ్ ఐవీ ఇంజక్షన్

లక్నో, ఫిబ్రవరి 17, పెళ్లి అనేది ప్రతి ఒక్కరి కల. పెళ్లి తర్వాత ప్రతి ఒక్కరూ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు. వారికో సొంత ప్రపంచం ఏర్పడుతుంది. కానీ వివాహమే ఒకరి మరణానికి కారణమైతే? ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక మహిళ విషయంలో కూడా ఇలాంటిదే జరిగింది. ఆమె అత్తమామలు కట్నం తీసుకురావాలని పెళ్లి అయిన నాటి నుంచే వేధింపులు మొదలు పెట్టారు. వాళ్లు అడిగినంత కట్నం ఇవ్వలేకపోవడంతో.. ఆమెకు హెచ్‌ఐవి సోకిన ఇంజక్షన్ ఇచ్చారు. ఆ తర్వాత పోలీసు శాఖతో సహా మొత్తం జిల్లాలో కలకలం చెలరేగింది. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు ఈ వార్తపై పలు రకాల కామెంట్స్ చేస్తున్నారు.ఆ మహిళ అత్తమామలపై క్రిమినల్ ఫిర్యాదు నమోదు చేయాలని సహారన్‌పూర్ కోర్టు యుపి పోలీసులను ఆదేశించింది. ఆ మహిళ అత్తమామలు కట్నం డిమాండ్‌ను తీర్చకపోవడంతో ఆమెకు హెచ్‌ఐవి సోకిన ఇంజక్షన్ ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు సహారన్పూర్ నివాసి అని సహరన్పూర్ ఎస్పీ (గ్రామీణ) సాగర్ జైన్ తెలిపారు. ఆమె భర్త, బావమరిది, వదిన, అత్తపై ఐపీసీ సెక్షన్ 307 కింద కేసు నమోదు చేశామని తెలిపారు. ఇది కాకుండా నిందితులపై 498ం, 323, 328, 406 సెక్షన్లు కూడా విధించబడ్డాయి.ఆ మహిళ తండ్రి తన కుమార్తెకు ఫిబ్రవరి 2023లో సంప్రదాయబద్ధంగా వివాహం చేసినట్లు తెలిపారు. ఈ పెళ్లికి దాదాపు 45 లక్షల రూపాయలు ఖర్చు పెట్టినట్లు చెప్పాడు. వరుడికి కట్నంగా సబ్-కాంపాక్ట్ వాజఎ, రూ.15 లక్షల నగదు ఇచ్చారు. కానీ దీని తర్వాత అత్తమామలు రూ. 10 లక్షల నగదు, ఒక పెద్ద వాజఎ కావాలని డిమాండ్ చేయడం మొదలు పెట్టారు. అందుకోసం తన కూతురును తీవ్ర చిత్ర హింసలకు గురిచేశారని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. 25 మార్చి 2023న, ఆ మహిళను వేధించి, ఇంటి నుండి వెళ్లగొట్టిన తర్వాత, పంచాయతీ నిర్ణయంతో ఆమెను తిరిగి ఆమె అత్తమామల ఇంటికి పంపించారు. కానీ కట్నం మీద ఆశ మాత్రం వాళ్లకు చావలేదు.

వారు కోడలి మీద కోపంతో ఎలాగైన చంపాలని నిర్ణయించుకుని ఆమెకు ఊఎఎ ఇంజెక్షన్ ఇచ్చారు.ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయిన వెంటనే, నెటిజన్లు తీవ్రంగా రెస్పాండ్ అయ్యారు. విషయం వైరల్ కావడంతో దేశ మంతా చర్చనీయాంశంగా మారింది. నెటిజన్లు అలాంటి వ్యక్తులను అస్సలు వది పెట్టకూడదని.. వారి ఆత్మ వణికిపోయే విధంగా శిక్షించాలని కామెంట్ చేశారు. మరొక యూజర్ ?కట్నం గురించి కలలో కూడా ఆలోచించడానికి భయపడే విధంగా శిక్ష విధించాలన్నారు. మరొక నెటిజన్? ఆరోపణలు నిజమైతే శిక్ష మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ కామెంట్ చేశాడు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావు పీఏ అరెస్ట్

హైదరాబాద్, ఫిబ్రవరి 17, (న్యూస్ పల్స్) తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలతోపాటు, తమకు అనుకూలంగా లేనివారి ఫోన్లు ట్యాప్ చేయించింది. 2023 ఎన్నికల్లో అధికారం కోల్పోయిన తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంవిచారణకు ఆదేశించింది. పోలీసులు ఇప్పటికే విచారణ జరిపి పలువురిని అరెస్టు చేశారు. ఏడాదికాలంగా వారు జైల్లో ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవలే రాధాకిషన్‌రావుకు హైకోర్టు, తిరుపతన్నకు సుప్రీంకోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చాయి. ప్రణీత్‌రావుకు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న పెద్దలు ఎవరన్నది మాత్రం ఇప్పటికీ తేలలేదు. ఈ తరుణంలో కేసు విచారణ నత్తనడకనా సాగుతున్న సమయంలో ఒక ట్విస్ట్ చోటుచేసుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ ఫోన్ ట్యాపింగ్ చేసి బెదిరింపులు, వేధింపులకు గురిచేసిన ఫిర్యాదుకు సంబంధించి పంజాగుట్ట పోలీసులు వేగం పెంచారు. ఓ రైతుకు తెలియకుండా డ్యాకుమెంట్స్‌తో హరీశ్‌రావు పీఏ వంశీకృష్ణ సిమ్‌కార్డు కొనుగోలు చేసి ఆ సిమ్ వినియోగించి బెదిరింపులకు చక్రధర్‌గౌడ్‌ను బెదిరించాడు. విచారణలో నిర్ధారణ కావడంతో హరీశ్‌రావు పీఏ వంశీకృష్ణతోపాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారిని మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా ఈనెల 28 వరకు ముగ్గురికి రిమాండ్ విధించారు. సిద్దిపేట జిల్లాలో చక్రధర్ గౌడ్ ఎలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా వంశీకృష్ణ, సంతోశ్ కుమార్, పరశురాములు కలిసి ఓ రైతు గుర్తింపు కార్డులతో సిమ్ కార్డు కొనుగోలు చేసి బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఆరోగ్యశ్రీ శాఖలో పనిచేస్తూ అవినీతికి పాల్పడినట్లు హరీశ్ రావు పీఏ వంశీకృష్ణపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో అతడు కీలక వ్యక్తిగా ఉన్నారు. ఆరోగ్యశాఖ మంత్రిగా హరీశ్ రావు ఉన్నప్పుడు ఆయన పేషీలో వంశీకృష్ణ పనిచేశారు. గతేడాది ఫోన్ ట్యాపింగ్, బెదిరింపులపై చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు తాజాగా ఆ ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫిబ్రవరి 28వ తేదీ వరకు ముగ్గురు నిందితులకు రిమాండ్ విధించారు.డీఎస్పీ ప్రణీత్‌రావు సహాయంతో సిద్దిపేటలో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసి 2023 నుంచి తన ఫోన్‌తోపాటు, తన భార్య, కుటుంబ సభ్యులు, డ్రైవర్ సహా అందరి ఫోన్లనూ ట్యాప్ చేశారని చక్రధర్‌గౌడ్ ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై

ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తనపై అక్రమ కేసులు పెట్టి పలు రకాలుగా వేధించారని చక్రధర్‌గౌడ్ ఆరోపణలు చేశారు. ఈ కేసులో ఏ1గాహరీష్ రావు, ఏ2గా రాధాకృష్ణన్ రావులు ఉన్నారు. ఇదిలా ఉంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన ప్రణీత్‌రావుకు బెయిల్ లభించింది. నాంపల్లి కోర్టు ఆయనకు ఫిబ్రవరి 14న బెయిల్ ఇచ్చింది. ప్రణీత్‌రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై పలుమార్లు విచారణ జరిపిన ధర్మాసనం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో ప్రణీత్‌రావు ఏ?2గా ఉన్నారు. ఇదే కేసులో నిందితులుగా ఉన్న తిరుపతన్న, ప్రభాకర్‌రావు, భుజంగరావుకు అనారోగ్య కారణాల దృష్ట్యా మధ్యంతర బెయిల్ మంజూరైంది. రాధాకిషన్‌రావుకు హైకోర్టు, తిరుపతన్నకు సుప్రీంకోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చిందని.. ఈ క్రమంలో సంవత్సర కాలంగా చంచల్‌గూడా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ప్రణీత్‌రావుకు కండీషన్ బెయిల్ ఇవ్వాలని కోరడంతో.. వాదనలను పరిగణనలోకి తీసుకుని కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.

# తెరపైకి ఫాల్కన్ స్కామ

హైదరాబాద్, ఫిబ్రవరి 17, )నగరంలో మరో భారీ స్కామ్ వెలుగు చూసింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో కేటుగాళ్లు భారీ మోసానికి తెరతీశారు. అమాయకులకు అధిక లాభాలు ఆశ చూపి ఏకంగా రూ.850 కోట్లు కొట్టేశారు. తక్కువ మె?త్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని అమాయకులను కేటుగాళ్లు నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ బురిడీ కొట్టించారు. మె?బైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు.హైదరాబాద్‌లో క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్పేరుతో 2021లో కొంతమంది కంపెనీ పెట్టారు. చిన్న తరహా పెట్టుబడుల పేరుతో ఫోంజి స్కీమ్ ను తీసుకువచ్చారు. ఏజెంట్లను నియమించుకుని అమాయకులకు వల పన్నారు.చిన్న తరహా పెట్టుబడుల పేరుతో ఫాల్కన్ సంస్థ మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్క హైదరాబాద్?లోనే ఫాల్కన్ సంస్థ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు తెలిసింది. ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ డైరెక్టర్ కావ్య నల్లూరితో పాటు సంస్థ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెలును పోలీసులు చీటింగ్ కేసులో అరెస్ట్ చేశారు.తక్కువ మె?త్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయంటూ నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ ప్రజలను బురిడీ కొట్టించారు. మె?బైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు. దేశవ్యాప్తంగా 6,979 మంది బాధితుల నుంచి 17 వేల కోట్లు వసూలు చేసిన ఈ ఘరానా మోసం గురించి తెలిసి పోలీసులే కంగుతిన్నారు. బ్రిటానియా, గోద్రెజ్, అమెజాన్ వంటి సంస్థలో పెట్టుబడుల పేరుతో మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫాల్కన్?కు అనుబంధంగా 14 సంస్థలు ఏర్పాటు చేసి ఈ వసూళ్లకు పాల్పడ్డారు.కేవలం 45 నుంచి 180 రోజుల్లోనే 11 నుంచి 22 శాతం రిటన్స్ వస్తాయని చెప్పడంతో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. ఒక్కొక్కరి వద్ద రూ.25 వేల నుంచి రూ.9 లక్షల వరకూ పెట్టుబడుల పేరుతో వసూలు చేశారు కేటుగాళ్లు. అందినకాడికి దోచుకున్న తర్వాత ఈ ఏడాది జనవరి 15 క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులంతా సైబరాబాద్ పోలీసులను ఫిర్యాదు చేశారు.దీంతో సంస్థ వైస్ ప్రెసిడెండ్ పవన్ కుమార్ ఓదెల, డైరెక్టర్ కావ్య నల్లూరిని అరెస్ట్ చేశారు. పట్టుపడిన ఇద్దరూ అమర్ దీప్ కుమార్, అర్యాన్ సింగ్, యుగంధర్ సింగ్ అనే ప్రధాన నిందితులతో కలిసి వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో గుర్తించారు. వీరంతా సేకరించిన రూ.1,700 కోట్లలో రూ.850 కోట్లు తిరిగి చెల్లించారని, మిగతా రూ.850 కోట్లకు కుచ్చుటోపీ పెట్టారని వెల్లడించారు. ఆ నగదును 14 షెల్ కంపెనీలకు దారి మళ్లించారని తెలిపారు. ఇదిలా ఉండగా.. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ సంస్థకు చెందిన ముగ్గురు కీలక వ్యక్తులు ఇప్పటికే దుబాయ్?కు పారిపోయారు. చైర్మన్ అమర్?దీప్ కుమార్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆర్యన్ సింగ్, సందీప్ దుబాయ్?కు పారిపోయారు. ఈ ముగ్గురిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. మొత్తం ఈ సంస్థకు చెందిన 20 మందిపై సైబర్ క్రైం పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సంస్థకు చెందిన ఆరుగురు ఉద్యోగులు ఇండియాలోనే ఉన్నారని భావిస్తున్న పోలీసులు వీరి కోసం వెతుకులాట సాగిస్తున్నారు. ఈ ఎఫ్ఐడీ సంస్థకు చెందిన బిజినెస్ హెడ్ పవన్?ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కంపెనీకి ఇద్దరు డైరెక్టర్లుగా ఉన్నారు. ఒకరు అమర్ దీప్ కుమార్, మరొకరు వి.కావ్య. మిగిలిన వాళ్లంతా కంపెనీలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కావడం గమనార్హం. పోలీసులు ఏ1గా అమర్ దీప్ కుమార్ పేరును, ఏ2గా కావ్య పేరును చేర్చారు. ఇన్వెస్టర్ల నుంచి ఒక మొబైల్ యాప్ ద్వారా ఈ ఎఫ్ఐడీ సంస్థ డబ్బులను కలెక్ట్ చేసింది.కనిష్టంగా 15 రోజులు.. గరిష్టంగా ఆరు నెలల కాల పరిమితి వరకూ పెట్టుబడులు పెట్టొచ్చని ఇన్వెస్టర్లను ఈ సంస్థ నమ్మించింది. కొన్ని నెలల పాటు ఇన్వెస్టర్లకు లాభాలను చూపించింది. ఒక పెద్ద మొత్తం కాగానే కుచ్చుటోపీ పెట్టింది. ఈ కంపెనీ ఆఫీస్ హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో ఉంది. జనవరి 10 నుంచి ఈ కంపెనీ ఇన్వెస్టర్లకు డబ్బులు ఎగ్గొట్టింది.

# తెలంగాణలో ఊపందుకున్న క్యాస్ట్ పాలిటిక్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 17, రాకీయాల్లో కులాల ప్రస్తావన చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసలు ప్రధాని మోదీ బీసీ కులానికి చెందిన వ్యక్తి కాదని వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్‌పై బీజేపీ భగ్గుమంది.ఇటీవల తెలంగాణలో కులగణన జరిగింది. ఈ నివేదికను సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అప్పటినుంచి ప్రభుత్వంపై విమర్శలు పెరిగాయి. ప్రభుత్వానివి కాకి లెక్కలని బీఆర్ఎస్ విమర్శించింది. కానీ బీజేపీ మాత్రం కొత్త అంశాన్ని తెరపైకి తీసుకొచ్చింది. ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ లాంటివారు ప్రశ్నించారు. దీనికి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా.. బీసీలు.. ముఖ్యంగా హిందువులు నష్టపోతారని సంజయ్ పదేపదే వ్యాఖ్యానిస్తున్నారు. బీజేపీ ఓబీసీలను ముఖ్యమంత్రులను, ప్రధానులను చేస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం మోసం చేస్తుందని కమలం నేతలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్.. ప్రధాని కుల ప్రస్తావన తీసుకొచ్చారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టుకతో బీసీ కాదు. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. నేను చాలా జాగ్రత్తగా ఈ పదం వాడుతున్నా. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. మోదీది పుట్టుకతో ఉన్నత కులం. కానీ 2001లో ముఖ్యమంత్రి అయ్యాక ఆయన కులాన్ని బీసీ కులాల్లో కలుపుకున్నారు అని' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 14న శుక్రవారం నాడు రేవంత్ ఈ కామెంట్స్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు వరుసగా కౌంటర్లు ఇచ్చారు. రాహుల్ గాంధీ కులం ఏంటని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ కులగణనపై తాము ప్రశ్నిస్తుంటే.. మోదీ కుల ప్రస్తావన ఎందుకని ప్రశ్నించారు. ఇదే అంశంపై రెండ్రోజులుగా బీజేపీ నేతలు మాటల దాడి చేస్తున్నారు. దీంతో తెలంగాణ రాజకీయం అంతా కులాల చుట్టూ తిరుగుతోంది.ప్రధాని నరేంద్ర మోదీ.. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని వాద్ నగర్ ప్రాంతంలో జన్మించారు. మోద్ ఘాంచి అనే కులంలో మోదీ పుట్టారని బీజేపీ నేతలు చెబుతున్నారు. మోదీ పుట్టినప్పుడు ఆయన కులం జనరల్ (ఓసీ) జాబితాలోనే ఉంది. కానీ.. మండల్ కమిషన్ సిఫారసు మేరకు మోద్ ఘాంచి కులాన్ని గుజరాత్ ప్రభుత్వం ఓబీసీల జాబితాలో చేర్చింది.'మండల్ జాబితా 91(ఎ)లో మోద్ ఘాంచి కులం ఉంది. 1994 జూలై 25న ఓబీసీ కులాల జాబితాలో మోద్ ఘాంచి కులాన్ని చేర్చుతూ.. గుజరాత్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదే అంశాన్ని జాతీయ బీసీ కులాల కమిషన్ వెల్లడించింది' అని ఇటీవల కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. 'మోద్ ఘాంచి కులాన్ని గుజరాత్‌లో ఓబీసీ జాబితాలో చేర్చే సమయంలో.. నరేంద్ర మోదీ ఏ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన సంస్థ కోసం పనిచేసేవారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీనే గుజరాత్‌లో అధికారంలో ఉంది' అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

# కమీషన్లు, కుట్రలు తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమి లేదు

## కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్,టీచర్, గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అర్హతే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. టీచర్లు గ్రాడ్యుయేట్ల పక్షాన ఎన్నడైనా పోరాటాలు చేశారా? అని ప్రశ్నించారు. 317 జీవోకు వ్యతిరేకంగా ఎన్నడైనా కేసీఆర్ సర్కార్ తో కొట్లాడారా? గ్రూప్ 1 సహా నిరుద్యోగల పక్షాన ఎన్నడైనా జైలుకు వెళ్లారా? మరి కాంగ్రెస్ అభ్యర్థులకు ఎందుకు ఓట్లేయాలి? అని ప్రశ్నించారు. టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం కొట్లాడింది, జైలుకు వెళ్లింది, లాఠీదెబ్బలు తిన్న చరిత్ర బీజేపీదేనని స్పష్టం చేశారు. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తలతో కేంద్ర మంత్రి బండి సంజయ్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కరీంనగర్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడితే సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అనేక మంది బీజేపీ కార్యకర్తలపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పలు కేసులు పెట్టి వేధించిందని తెలిపారు. అయినా వెనుకాడకుండా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హ్యాట్సాఫ్ చెప్పారు. కమీషన్ల కోసం నాడు బిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ పనిచేస్తుందని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ప్రతి పనికి సంబంధించి బిల్లులో 14 నుండి 18 శాతం కమీషన్ అడుగుతున్నారని తెలిపారు. కమీషన్ ఇవ్వకుండా బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. టీచర్ల కోసం నిరంతరం కొట్లాడింది మనమే... ప్రతినెలా సక్రమంగా టీచర్లకు జీతాలు చెల్లించాలని బీజేపీ పోరాడిన ఫలితంగా నేడు అందరికీ జీతాలు వస్తున్నాయని తెలిపారు.

# పెద్దగట్టు జాతరలో మంత్రి ఉత్తమ్ ప్రత్యేక పూజలు

సూర్యాపేట,సూర్యాపేట జిల్లా కేంద్రము శివారులో పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి . స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ లింగమంతుల జాతరకు ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించింది. . భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. రాష్ట్రం, రైతులు అంతా సుభిక్షంగా ఉండాలని పెద్దగట్టు గొల్లగట్టు లింగమంతుల స్వామి వారిని వేడుకున్నట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# స్వామి వివేకానంద గురువర్యులు, కాళి ఉపాసకుడు రామకృష్ణ పరమహంస



## -నేడు ఆయన జయంతి

శ్రీ రామకృష్ణ పరమహంస అసలు పేరు గధాధర్ ఛటోపాధ్యాయ. ఇతను ఫిబ్రవరి 18, 1836న జన్మించాడు. 19 వ శతాబ్దపు "బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనం" లో ఈయన ప్రభావము చాలా ఉంది. ఆగష్టు 16, 1886న మరణించాడు. ఈయన ఒక ఆధ్యాత్మిక గురువు. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి.తనకి ఇష్టం లేకపోయినా గాని శిష్యుల కోరిక మేరకు శ్రీరామకృష్ణ పరమహంస ఒకరోజు పల్లకిలో కూర్చుని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్తున్నారు. వారు వెళుతున్న మార్గంలో ఒక వేశ్య వాడ వచ్చింది, చీకటి పడింది. విటుల కోసం ఎదురుచూస్తూ వేశ్యలు వారి ఇంటి గుమ్మం ముందు నిల్చుని ఉన్నారు. ఆ దృశ్యాన్ని రామకృష్ణ పరమహంస పల్లకిలో నుండి చూశారు. వెంటనే ఆ పల్లకి నుండి రామకృష్ణ పరమహంస బయటికి వచ్చి ఆ వేశ్యల దగ్గరికి వెళ్ళి వారి పాదాలకు మనస్ఫూర్తిగా, భక్తిభావనతో నమస్కారం చేస్తున్నారు. ఏమి జరుగుతుందో తెలియని ఆశ్చర్యంలో మునిగిపోయిన శిష్యులందరూ రామకృష్ణ పరమహంస గారిని తిరిగి పల్లకిలో కూర్చోబెట్టి కాళిమాత ఆలయానికి తీసుకువచ్చారు. శిష్యులందరూ.. "ఏంటిది గురువు గారు.. పల్లకి నుండి దూకి వేశ్యల కాళ్ళమీద పడి మొక్కడం ఏంటండి.." అని వినమ్రంగా అడిగారు.. దానికి పరమహంస "వాళ్ళు వేశ్యలుగా కనపడ్డారా మీకు.. నాకు మాత్రం సాయంత్రం వేళలో అన్ని చోట్ల అందరి రూపంలో నిలబడి నా తల్లి కాళిమాత నన్ను ఆప్యాయంగా పిలుస్తున్నట్టుగా అనిపించింది.." అని అన్నారు. ఈ సమాధానం వినేసరికి శిష్యులందరి హృదయంలో జ్ఞాన సూర్యుడు ఉదయించాడు.ప్రతి ఒక్కరి పుట్టుకకు ఒక కారణం ఖచ్చితంగా ఉంటుంది. ఇక్కడ పనికిరాని వాడు అంటూ ఎవరూ లేరు. ఒకరు స్వాతంత్రం సాధించడానికి పుడితే ఇంకొకరు సైంటిస్ట్ గా నూతన ఆవిష్కరణల కోసం పుట్టారు. ఒకరు డాక్టర్ గా ప్రాణాలను రక్షించడానికి పుడితే మరొకరు జవానుగా దేశ రక్షణ కోసం పుట్టారు. తమలోని శక్తిని, తమ విలువను పరిపూర్ణంగా తెలుసుకున్న వారే మహాత్ములుగా ఎదిగారు.. వారే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. రామకృష్ణ పరమహంస గారి జన్మకు కారణం సకల ప్రాణులను చైతన్య పరచడం. ఆధ్యాత్మిక తత్వమే సకల జనులను ఉన్నతులగా తీర్చిదిద్దుతుందని, ఆధ్యాత్మిక తత్వమే జనులకు ఉన్నతులగా తీర్చిదిద్దుతుందని, ఆధ్యాత్మిక తత్వమే జనులకు పరిపూర్ణ మనశ్శాంతిని కల్పిస్తుంది.. అని ఆచరించి, జీవించి, బోధించి ఎంతోమంది జీవితాలను కేవలం కొన్ని క్షణాలలో మార్చిన గురువు రామకృష్ణ పరమహంస. తల్లిదండ్రులు పరమహంసకు పెట్టిన పేరు గదాధర్, పశ్చిమ బెంగాల్ లోని కామార్పుకూర్ అనే మారుమూల గ్రామంలో అతిపేద తల్లిదండ్రులకు వారు జన్మించారు. పరమహంస గారికి చిన్నతనం నుండి చదువులు గాని, డబ్బు సంపాదించడం అనే వాటి మీద అస్సలు ఇష్టం ఉండకపోయేది. కాని లలితకళలు, చిత్రలేఖనం, ప్రకృతిని చిన్నతనం నుండి మనస్ఫూర్తిగా ప్రేమించేవారు. పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయులు చెప్పే పాఠాల కన్నా సాధువుల బోధనలే శ్రద్ధగా వినేవారు. అప్పటి వరకు వారి జీవితం సాధారణంగానే సాగిపోయింది కాని కొంత కాలానికి పరిస్థితుల మూలంగా దక్షిణేశ్వరంలోని కాళిమాత దేవాలయంలో పూజారిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత వారి జీవితం సమూలంగా మారిపోయింది.పూజారిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి గర్భగుడిలో ఉన్న కాళిమాత ప్రతిమను చూస్తూ "ఈ రూపంలో ఉన్నది నిజంగా కాళిమాత యేనా లేదంటే ఉట్టి జీవంలేని రాయి మాత్రమేనా" అని తదేకంగా చూసేవారు. ఇందులో నిజంగా దేవత ఉంటే ఖచ్చితంగా నాకు కనిపించాలి, మాట్లాడాలి, నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి అని కాళిమాత ప్రత్యక్షం కావాలని ప్రార్థనలను ప్రారంభించారు. చిన్నపిల్లవాడిని కన్నతల్లి ఒంటరిగా ఒదిలిపెడితే ఆ పిల్లవాడు అమ్మకోసం ఎలా ఏడుస్తారో అలా అమ్మ దర్శనం కోసం కన్నీటితో వేడుకునేవారు.. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ఆలయం, అడవి అన్న ప్రాంతం లేకుండా కాళిమాత దర్శనం అయ్యేంత వరకు ప్రార్థన ఆపలేదు. ఒక దివ్య రోజునాడు కాళిమాత దర్శనం పరమహంసకు కలిగింది. ఇలా ఒక్కరోజు జరగలేదు.. ఆయన ఎప్పుడు ఆర్తితో పిలిచినా గాని కన్నబిడ్డను చేరుకునే తల్లిలా ప్రేమతో అమ్మవారు దర్శన భాగ్యం కల్పించేవారు.రామకృష్ణ పరమహంస, శారదామాతలకు చిన్నతనంలోనే వివాహం జరిగినా కాని సంతానం, సంసార బంధంతో సమస్త మానవాళికి చెయ్యవలసినవి చెయ్యలేమని దంపతులిద్దరూ శారీరకంగా జీవితాంతం కలవకుండా బ్రహ్మచర్యం పాటించారు. రామకృష్ణ పరమహంస గారి గురువు తోతాపురి. ఆయన బోధనలతో పరమహంసకు తాను ఎవరో తన పుట్టుకకు అర్థం ఏమిటో తెలుసుకున్నారు. ఇక అప్పటి నుండి తన బోధనలను విశ్వవ్యాప్తం చేశారు. హిందూ మతం నుండి మాత్రమే ?

# మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి...

## దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత

న్యూఢిల్లీ :ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే వేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్ పో లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ఫ్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత,జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ఢిల్లీ పర్యటనకు వచ్చిన మంత్రి సవితకు ఏపీ భవన్ లో ఘన స్వాగతం లభించింది.

# దీపాదాస్ మున్షీపై వేటు ఎందుకు...?

హైదరాబాద్, ఫిబ్రవరి 17,కొన్నిరోజులుగా తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మార్పు ఉంటుందని వార్తలు గట్టిగా వినిపించాయి. అనుకున్నట్లు కాంగ్రెస్ అధిష్టానం.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యతను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించింది. ఒకట్రెండు రోజుల్లో మీనాక్షి నటరాజన్.. తెలంగాణ కొత్త ఇన్‌ఛార్జ్‌గా.. రాష్ట్ర అధినాయకత్వంతో భేటీ కాబోతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరరాజన్ ముందు ఉన్న సవాళ్లు ఏంటనే చర్చ సాగుతోంది. బాధ్యతలు చేపట్టగానే ఆమె ముందు ఉన్న మెయిన్ టాస్క్.. లోకల్ బాడీ ఎన్నికలు. ఈ బాధ్యతలను అధిష్టానం ఆమెపై ఉంచింది. ముందుగా ఇందులో నటరాజన్.. తన మార్క్ చూపించి.. శ్రేణుల్లో ధైర్యాన్ని నింపాల్సి ఉంది. వీటితో పాటు ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేల ఎపిసోడ్ ఆమె ముందున్న మరో బిగ్ టాస్క్. నేతలను వ్యక్తిగతంగా కలిసి అందరి సమస్యలు తెలుసుకుని అందరిని కలుపుకుంటూ ముందుకు వెళ్లాల్సి ఉందనేది నేతల మాటగా తెలుస్తోంది.మరోవైపు.. పార్టీలో పాత, కొత్త నేతల మధ్య కొన్ని వివాదాలు ఉన్నాయి. వాటిని సరిదిద్దూతూనే .. కొన్ని అంశాల్లో ఆచూతూచి అడుగులు వేయాల్సిన అవసరం ఉందనే చర్చ సాగుతోంది. ప్రభుత్వానికి..టీపీసీసీ కి మధ్య వారధిగానూ ఆమె సేవలు అత్యంత కీలకం కానున్నాయనేది పొలిటికల్ వర్గాల్లో సాగుతున్న చర్చ. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను.. ప్రజల్లోకి తీసుకువెళ్తూనే ప్రభుత్వ పథకాలను పార్టీ పరంగా క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడం లాంటివి కూడా కీలకంగా మారనున్నాయి. ఎప్పటికప్పుడు సమన్వయంతో కార్యచరణ రూపొందించడం కూడా కొత్త బాస్ ముందున్న టాస్క్‌గా తెలుస్తోంది.మొదటి నుంచీ పార్టీ కోసం కష్టపడి జెండా మోసిన వారికి.. పార్టీలోనూ.. ప్రభుత్వంలోనూ సముచిత గౌరవం కల్పించేలా చొరవ తీసుకోవాల్సి ఉంది. పార్టీని నమ్ముకుంటే.. ఎప్పటికైనా మంచి జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించేలా కొత్త సారథి చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే..గతంలో పనిచేసిన అనుభవంతో మీనాక్షి.. ఈ టాస్క్‌లు పెద్ద లెక్క కాదనే వాదనలు ఉన్నాయి. నిజాయితీగా పనిచేసే వారికి సముచిత స్థానం ఇవ్వాలనే ఆలోచనతోనే.. కేంద్ర అధినాయకత్వం మీనాక్షిని తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా పంపిందట. సో ఆశించిన విధంగా పార్టీ మరింత బలోపేతం అయ్యే అవకాశాలున్నాయని పొలిటికల్ వర్గాల్లో సాగుతోంది.ఇప్పటివరకు దీపాదాస్ మున్షీ.. కేరళ రాష్ట్రంతో పాటు తెలంగాణకు అదనపు బాధ్యతలు అందించారు. ప్రస్తుతం ఆమెను.. కేరళకు ఫుల్ టైమ్ ఇన్‌ఛార్జ్ అవకాశం కల్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజురోజుకీ వస్తున్న ఆదరణ నేపథ్యంలో ఇక్కడ ఫుల్ టైమ్ బాధ్యతల కోసం మీనాక్షిని.. కాంగ్రెస్ నియమించింది. మరోవైపు.. మున్షిపై.. కొన్ని నెలలుగా భిన్నమైన అభిప్రాయాలు కూడా వ్యక్తమైనట్లు తెలుస్తోంది. సమయానికి నేతలకు అందుబాటులో లేకపోవటం ఆమెకు మైనస్‌గా మారిందనే టాక్ ఉంది. కీలక సమయాల్లో ఆమె పాత్ర లేకపోవడం .. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లోను అంటీముట్టనట్టుగా వ్యవహరించారనే గుసగుసలున్నాయి. ఆయా అంశాలను పరిగణలోకి తీసుకుని ఏఐసీసీ.. మీనాక్షిని రంగంలోకి దించిందనే చర్చ సాగుతోంది.మొదటిసారిగా లోకల్ బాడీ ఎన్నికలకు మహేష్ కుమార్ గౌడ్ సిద్ధమయ్యారు. తన మార్క్ కనబర్చాలని ఆయన ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో..కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ కూడా రావడంతో?పార్టీపరంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకపోలేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీని గెలుపుతీరాలకు చేర్చి.. అధిష్టానానికి భరోసా కల్పించడం సహా క్యాడర్, లీడర్లలో ఉత్సాహం నింపాల్సి ఉంది. తెలంగాణలో పార్టీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. మీనాక్షీ ఎలాంటి యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తారనేది చూడాల్సి ఉంది.

# కోనేరు కోనప్ప దారెటు


అదిలాబాద్, ఫిబ్రవరి 17, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో సంచలనం అంటే సిర్పూర్ నియోజకవర్గానిదే.. ఎప్పుడు ఏది జరిగినా రాష్ట్రవ్యాప్త చర్చకు దారి తీస్తుంది. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది.. రాజకీయపరంగా ఎప్పుడూ సైలెంట్ గా ఉండే మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచనాలకు దారి తీస్తున్నాయి. ఆయన మాట్లాడిన మాటలు కాంగ్రెస్ పార్టీలో ఉన్న విభేదాలు బయటపెట్టినట్లయ్యిందని పలువురు చర్చించుకుంటున్నారు. సొంత పార్టీలోనే అసమ్మతి రాజుకోవడంతో కోనప్పా మండిపడుతున్నారు.తాను చెప్పిన పనులతో పాటు గతంలో నియోజకవర్గానికి తాను తీసుకువచ్చిన పనులు సైతం రద్దు చేస్తుండటం ఆయన కోపానికి ఆజ్యం పోసినట్లయ్యింది. దీంతో ఏం చేయాలనే విషయంలో ఆయన మల్లగుల్లాలు పడుతున్నారు. దీనికి తోడు ఇటివలే ఆయన తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించడం రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన తర్వాత బీఎస్పీ పార్టీలో చేరి, ఆ తర్వాత బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుని అటు నుంచి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. ఇప్పుడు ఆ పార్టీలోనే ఆయనకు ఇబ్బందులు తప్పడం లేదు.. స్థానికుడైన ఎమ్మెల్సీ దండే విఠల్ సైతం ఇక్కడ రాజకీయంగా పాగా వేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప, దండే విఠల్ మధ్య ప్రచ్ఛనయుద్ధం సాగుతోంది.నిన్న మొన్నటి వరకు ఉప్పు, నిప్పులా ఉన్న కోనేరు కోనప్ప, ఆయన అల్లుడు శ్రీనివాస్ కలిసిపోయినా.. దండే విఠల్ రూపంలో కోనప్పకి కాంగ్రెస్ లో అడ్డంకిగా మారారు. కోనప్ప రాజకీయంగా ముందుకు సాగాలని చూసినా దండే విఠల్ కు పదవి ఉండటం, కోనప్పకి అలాంటిదేమీ లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. అదే సమయంలో అధిష్టానం నుంచి సరైన మద్దతు లేకపోవడంతో ఏం చేయాలో ఆలోచనలో పడ్డారు. ఇక ఇదంతా ఒక్కెత్తు కాగా, ఆయన ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో విడుదల చేయించిన నిధులు, అభివృద్ధి పనులను సైతం రద్దు చేయించడం ఆయనకు పుండు మీద కారం చల్లినట్లైంది. వీటన్నంటిని గమనించిన కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీనీ వీడేందుకు సిద్ధమయ్యారు.ఇటీవల ఓ సభలో తాను వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏ రాజకీయ నిర్ణయమైనా ప్రజల ముందే తీసుకుంటానని స్పష్టం చేశారు. కేసీఆర్ దేవుడిలా వంతెన, రోడ్లు, అభివృద్ధి పనులు మంజూరు చేస్తే వాటిని రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలోని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా వెంట ఉంటూ నన్నే ముంచిన ఘటాలు ఉన్నారని అన్నారు. గుడిపేట, వీర్ధండి బ్రిడ్జి నిర్మాణానికి ప్రజలు ఉద్యమం చేయాలన్నారు. పదవిలో ఉన్న నాయకులు మీ ఊరికి వస్తే నిలదీయండంటూ పిలుపునిచ్చారు. కోనేరు కోనప్ప తిరిగి బీఆర్ఎస్ పార్టీకి దగ్గరయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇటీవలే కేస్లాపూర్ నాగోబా జాతరకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి వచ్చి నాగోబాను దర్శించుకున్నారు. అప్పుడే ఈ విషయం తేటతేల్లైంది కానీ, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటివలే ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడిన మాటల్లో రెండు, మూడు సార్లు కేసీఆర్ ను పొగడడం, రాష్ట్ర ప్రభుత్వాన్ని, అందులో ఉన్న మంత్రులు, నాయకులను తిట్టడం దానికే సంకేతం అని పలువురు స్పష్టం చేస్తున్నారు.కేసీఆర్ దేవునిలా వంతెనలు, రోడ్లు మంజూరు చేశారని ఆయన ప్రసంగంలో చెప్పుకొచ్చారు. అదే సమయంలో కేసీఆర్ దయతోనే ఈ ప్రాంత రైతులకు వేల సంఖ్యలో విద్యుత్ కనెక్షన్లు ఇప్పించగలిగానని చెప్పుకొచ్చారు. ఇలా కేసీఆర్ ను పొగుడుతూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని తిడుతూ తాను మాత్రం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఇంకా చాలా దూరం ఉన్న సమయంలో కోనేరు దారెటు..? అనేది కొద్ది రోజుల తర్వాత కానీ తెలియదు..!

# సికింద్రాబాద్ అయిపోయో... ఇక హైదరాబాద్...

హైదరాబాద్, ఫిబ్రవరి 17,నాంపల్లి రైల్వే స్టేషన్ భవనాలను త్వరలో కూల్చి వేయనున్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద ఈ స్టేషన్ ను కూల్చి వేసి కొత్త స్టేషన్ ను నిర్మించనున్నారు. రూ.309 కోట్ల వ్యయంతో అప్‌గ్రేడ్ పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో మరమ్మతుల పనులు కొనసాగుతున్నాయి. భాగ్య నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలను అధికారులు ఇప్పటికే నేలమట్టం చేశారు. ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. 1952లో కట్టిన సికింద్రాబాద్ స్టేషన్ ప్రధాన భవనాలను రైల్వే అధికారులు రెండు రోజుల క్రితం కూల్చివేశారు. అలాగే రాబోయే కొద్ది రోజుల్లో నాంపల్లిలోని చారిత్రాత్మకమైన హైదరాబాద్ దక్కన్ స్టేషన్ ను కూడా త్వరలో మరమ్మతుల చేపట్టనున్నారు.అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద నాంపల్లి రైల్వే స్టేషన్ ఎంపికైంది. దాదాపు రూ.309 కోట్ల వ్యయంతో అప్ గ్రేడ్ పనులు ప్రారంభించనున్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ భవనంపై ఓ రైల్వే సీనియర్ అధికారి మాట్లాడారు. స్టేషన్ ప్రధాన భవనం అధ్వాన్నంగా ఉందన్నారు. పైన స్లాబ్ నుంచి పెచ్చులు కింద ఊడి పడుతున్నాయని తెలిపారు. 'దీంతో రైల్వే సిబ్బంది ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రైల్వే స్టేషన్ కు ప్రతి రోజు దాదాపు 40 వేల మంది వరకు రాకపోకలు కొనసాగిస్తుంటారు. హైదరాబాద్ స్టేషన్ మరమ్మతులు పనులు త్వరగ చేపట్టి.. ప్రయాణికులు సౌకర్యవంతంగా స్టేషన్ కు వచ్చేలా చూడాలి' అని అధికారి తెలిపారు.


# కమలంలో పీక్స్ కు చేరిన అంతర్గత పోరు...

హైదరాబాద్, ఫిబ్రవరి 17, తెలంగాణ బీజేపీలో మళ్లీ రచ్చ మొదలైందంటూ వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీలో సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షుల నియామకంపై విమర్శలు?పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయి. మొదటి విడతలో 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించిన కాషాయ పార్టీ? రెండో విడతలో నలుగురు పేర్లు ప్రకటించింది. దీంతో అధ్యక్షుల సంఖ్య 23కి చేరింది. మిగిలిన జిల్లాల్లో అధ్యక్ష ఎంపికను పెండింగ్‌లో పెట్టి ఊరిస్తూ వస్తోంది. అయితే అధ్యక్షుల ప్రకటనలో ఊరిస్తోందా.. లేక అనుకున్న వారికి ఇచ్చేందుకు యత్నాలా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. తాజాగా ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలతో? ఆ వాదనలకు ఆజ్యం పోసినట్లు అయ్యిందనే కామెంట్స్ జోరుగా వినిపిస్తున్నాయిమహిళలకే పెద్దపీట వేస్తామంటూ ప్రేమ ఒలకబోసిన కమలం పార్టీ..ఇప్పటి వరకూ ప్రకటించిన 23 జిల్లాల అధ్యక్షుల్లో కేవలం ఒక్క మహిళకే అవకాశం ఇచ్చి..విమర్శలపాలవుతోంది. సంగారెడ్డి జిల్లా మినహాయిస్తే? హేమా హేమీలున్న జిల్లాలోనూ మహిళలకు.. ఒక్కరంటే.. ఒక్కరికీ కూడా అవకాశం ఇవ్వకపోవడంతో మహిళా నేతల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందట. అంతేకాదు? పార్టీలో పనిచేసే వారికి కాకుండా? ఇతరులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు కూడా ముందు నుంచే వినిపిస్తున్నాయి.సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని భారతీయ జనతా పార్టీ చెబుతోంది. గ్రామీణ స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నామని చెప్పుకుంటోంది. అందుకు భిన్నంగా నేతల తీరు కనిపిస్తోందని సొంత పార్టీలో చర్చ జరుగుతోందట. ఇప్పటికే.. బూత్, మండల స్థాయిలో



కమిటీలను సైతం ఏర్పాటు చేశామని.. అందులో భాగంగానే ఆయా జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తున్నామని రాష్ట్రనాయకత్వం చెబుతున్న మాట. ఇప్పటికే 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించామని చెబుతున్న కాషాయ పార్టీ.. చెబుతున్న లెక్కలకు.. చేసే పనులకు పొంతన లేకుండా వ్యవహరిస్తోందని.. సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. తాజాగా మరో నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించడంతో మళ్లీ రచ్చ మొదలైందని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. పార్టీలో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న రాజాసింగ్ వంతు వచ్చింది. ప్రకటించిన నాలుగు జిల్లాల్లో గోల్కొండ జిల్లాకు సంబంధించిన అధ్యక్షుడు నియామకం అంశంలో.. ఆయన రాష్ట్ర బీజేపీ నాయకత్వాన్ని ఎడాపెడా ఉతికి ఆరేశారట. ఎంఐఎం, బీఆర్ ఎస్ తో కుమ్మక్కై తిరిగిన.. ఉమా మహేంద్రకు? అధ్యక్ష పదవి ఎలా కట్టబెడతారంటూ మండిపడ్డారట. ఇప్పటికే అధ్యక్షులను ప్రకటించిన జిల్లాల్లో? మెజారిటీ జిల్లాల్లో అసంతృప్తి?. పీక్ స్టేజీలో ఉన్న నేపథ్యంలో రాజాసింగ్ చేసిన కామెంట్స్.. హాట్‌గా మారాయనే వార్తలు గుప్పుమంటున్నాయి. అసలే.. ఎంపిక విషయంలో ఇబ్బందుల్లో ఉన్న అధిష్టానానికి? రాజాసింగ్ లాంటి వ్యక్తి ప్రశ్నలతో ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందంటూ ప్రచారం సాగుతోంది.తెలంగాణ బీజేపీ అంటే అందరికీ ఠక్కున గుర్తొచ్చేది ఎమ్మెల్యే రాజాసింగ్ పేరు. ఆ పార్టీలో ఆయన ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్నారు. ప్రత్యర్థులను తనదైన శైలిలో ఇరకాటంలో పెట్టే వ్యక్తిగా రాజాసింగ్‌కు ఫాలోయింగ్ కూడా ఉంది. అలాంటి వ్యక్తి.. సొంతపార్టీపై చేసిన హాట్ కామెంట్స్.. రాష్ట్ర నాయకత్వానికి కొరకరాని కొయ్యగా మారాయనే టాక్ నడుస్తోంది. రాజాసింగ్ అంటే..ఒక మతానికి ఫైర్ బ్రాండ్‌గా చెబుతుంటారు. బీజేపీకి సంబంధించిన హిందువులు? ఆయన్ను అమితంగా ఇష్టపడుతారు. అలాంటి నేతకు.. ఇప్పుడు పార్టీలో ఆదరణ కరువైందనే వార్తలు గుప్పుమంటున్నాయి. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా రాజాసింగ్ కనిపించకపోవటంతో? వస్తున్న వార్తలకు మరింత బలం చేకూరునట్లు అవుతోంది.ఇక్కడే.. అసలైన ట్విస్ట్ ఉంది. నిజంగానే పార్టీ నేతలు? రాజాసింగ్‌ను దూరం పెడుతున్నారా.. లేక పార్టీ వ్యవహారాలు నచ్చక ఆయనే దూరంగా ఉంటున్నారా అనే చర్చ జోరుగా సాగుతోంది. ఉన్న ఫలంగా మరోసారి.. రాజాసింగ్ సొంత పార్టీపై సంచలనమైన వ్యాఖ్యలు చేయడంతో? ఎంపీలు, ఎమ్మెల్యేలు.. వారి వారి నియోజకవర్గాలలో కొందరి పేర్లు ప్రతిపాదిస్తూ వారికే అధ్యక్ష పదవులు ఇవ్వాలని అధిష్టానానికి సూచనలు చేశారట.

# మార్చిలో జనసేన వర్సెస్ వైసీపీ




విజయవాడ, ఫిబ్రవరి 17, మార్చి సమీపిస్తోంది.. మరో 10 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. మార్చి 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. అదే సమయంలో జనసేన ప్లీనరీ సైతం జరగనుంది. దీంతో అంతటా పొలిటికల్ హీట్ ఉంటుంది ఈ నెలలో. ఇప్పుడిప్పుడే వేసవి ప్రారంభమైంది. రాజకీయ వేడి కూడా ఉంది. ఇటువంటి తరుణంలో రెండు పార్టీలకు సంబంధించి కీలక కార్యక్రమాలు మార్చిలోనే ఉండడం విశేషం. దీంతో పోటా పూర్తిగా ప్రకటనలు ఉండనున్నాయి. అదే సమయంలో రాజకీయ విమర్శలు, వ్యూహాలు సైతం కొనసాగనున్నాయి. దీంతో మార్చిలో పొలిటికల్ హైట్ అండ్ సన్ వాతావరణం క్రియేట్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అధికార, విపక్షాలకు సంబంధించి ఒకే రోజు కార్యక్రమాల నిర్వహణ ఉండడంతో తప్పకుండా రాజకీయ అంశాలు, సంచలనాలు ఉండనున్నాయి.జనసేన ప్లీనరీని మార్చి 12 నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. పిఠాపురంలో ప్లీనరీ నిర్వహిస్తుండడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. లక్షలాదిమంది తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జనసేనకు ఈ ఎన్నికల్లో మంచి విజయం దక్కింది. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది జనసేన. అందుకే ఈ ప్లీనరీ జనసేనకు ప్రత్యేకం. ఇదే వేదికగా జనసేన సంచలన నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అటు రాజకీయంగా కొన్ని రకాల నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఇదివరకు ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది వైయస్సార్ కాంగ్రెస్పార్టీ. 2012 మార్చి 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. పుష్కర కాలం దాటి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుంది ఆ పార్టీ. అయితే తొలి ఆరేళ్లు బలమైన ప్రతిపక్షంగా ఉంది వైయస్సార్ కాంగ్రెస్. గత ఐదు సంవత్సరాలుగా అధికారపక్షంగా ఉండేది. అయితే ఈ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఆ పార్టీ పరిస్థితి మారింది. ఇప్పటివరకు ఒక లెక్క.. మొన్నటి ఎన్నికల తర్వాత మరో లెక్క అన్నట్టు ఉంది ఆ పార్టీ పరిస్థితి. చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం ఇది. అందుకే అధినేత జగన్మోహన్ రెడ్డి దూకుడుగా అడుగులు వేస్తున్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవం నాడు ఆయన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.ఉగాది నుంచి ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో పార్టీకి చెందిన కీలక నేతలు రాజీనామాలు ప్రకటిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లతో పాటు తటస్థ నేతలు వైసిపి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకోవైపు కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన సైతం.. ప్లీనరీ వేదికగా సంచలన ప్రకటనలు చేసే పరిస్థితి ఉంది. దీంతో సర్వత్రా దీనిపై ఉత్కంఠ కొనసాగుతోంది. మార్చిలో పొలిటికల్ హీట్ కొనసాగే పరిస్థితి ఉంది. చూడాలి మరి ఎలాంటి పరిణామాలు జరగబోతాయో!

# ఆచితూచి వ్యవహరిస్తున్న కాపులు

కాకినాడ, ఫిబ్రవరి 17, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడిప్పుడే పదవిలో కుదురుకుంటున్నారు. ఆయన డిప్యూటీ ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టి ఎనిమిది నెలలు మాత్రమే అవుతుంది. గత కొన్ని నెలల నుంచి ఆయన తనకు అప్పగించిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల పై ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఈ శాఖను ప్రక్షాళన చేయడం మొదలు పెట్టారు. ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకూ భారీ మార్పులు చేసి, బదిలీలు చేసి కొంత మంచి అధికారులను నియమించారు. ఈ శాఖ ద్వారా ప్రజలకు మరింత, మెరుగైన సేవలు చేయాలన్న లక్ష్యంతో పవన్ కళ్యాణ్ ఏరి కోరి గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖను అడిగి తీసుకున్నారు. ప్రజలకు ఏదో చేయాలన్న తపన ఆయన ప్రతి అడుగులో కనిపిస్తుంది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేయాలన్న తపనతో ముందుకు వెళుతున్నారు. ఆయన మరేదీపెద్దగా పట్టించుకోవడం లేదు. కేవలం లడ్డూ వివాదంపై తలదూర్చడం మినహా మిగిలిన రాష్ట్ర రాజకీయాల్లో ఆయన పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. అలాగే నిధుల కోసం ఢిల్లీకి పరుగులు తీయడం, కేంద్ర మంత్రులను కలవడం వంటి వాటికి దూరంగా ఉన్నారు. హంగూ ఆర్భాటాలను ప్రదర్శించడం లేదు. కేవలం తన కార్యాలయం, పార్టీ ఆఫీసు అంత వరకే పవన్ కల్యాణ్ పరిమితమయ్యారు. ఆ ఒక్కటీ తప్ప మరే ఆలోచనను ఆయన చేయడం లేదు. ఆయన లక్ష్యం ఒక్కటే. తాను తీసుకున్న శాఖకు హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేయాలన్నదే. కానీ ఇది కొంత క్యాడర్‌కు, ఆయన పార్టీ జనసేన, కూటమి పార్టీ గెలుపునకు అద్భుతమైన విజయాన్ని అందించడంలో కీలకమైన కాపు సామాజికవర్గంలో మాత్రం కొంత అసంతృప్తి కనిపిస్తుంది. అసహనమూ బయలుదేరిందంటున్నారు.ఆయన వద్దకు వెళ్లిన కొందరు మాత్రమే వ్యక్తిగతంగా ప్రయోజనం, లబ్ది పొందుతున్నా రు కానీ, కాపు సామాజికవర్గం గురించి పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం అందించిన కాపు సామాజికవర్గానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరుస్తారని పవన్ కల్యాణ్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కాపులు. ముఖ్యమంత్రి కాకపోయినా ఉప ముఖ్యమంత్రి అయినా పెద్దగా రెస్పాన్స్ లేదు. ఎనిమిది నెలలు దాటుతున్నా... అయితే కాపు సామాజికవర్గం నుంచి కూడా ఈ విషయంలో పెద్దగా ఎవరూ బయటపడలేదు. అందరూ మౌనంగానే ఉన్నారు. ఎనిమిది నెలలయినా తమ గురించి, తమ కమ్యునిటీ గురించి పట్టించుకోవడం లేదన్న కొంత అసంతృప్తి అయితే ఉభయగోదావరి జిల్లాల్లో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేశాయి. ఆ జిల్లాలపై కూడా ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టింది లేదు. పర్యటించింది కూడా తక్కువే. మంత్రి వర్గ సమావేశాల్లోనూ తమ కమ్యునిటీ ప్రయోజనాల గురించి ప్రస్తావించిన సందర్భం లేకపోవడం వారిని ఒకరకంగా ఇబ్బంది పెడుతుంది. ప్రస్తుతానికి వారు సైలెంట్ గా ఉన్నప్పటికీ, కొద్దికాలమైన తర్వాత అయినా తమను గురించి పట్టించుకుంటారన్న ఆశతో ఉన్నారు. మరి పవన్ ఏం చేస్తారో అన్నది వేచిచూడాల్సిందే.

# టెక్నాలజీ సాయంతో గంజాయి పట్టివేత

నెల్లూరు, ఫిబ్రవరి 17, నెల్లూరు గంజాయి రవాణాకు స్టాక్ పాయింట్‌గా మారిందన్న ఆరోపణలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఒరిస్సాతోపాటు ఏపీలోని విశాఖ ప్రాంతాల నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు నిత్యం గంజాయి అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. తరచూ హైవేపై పోలీసుల తనిఖీల్లో విలువల కొద్దీ పట్టుబడుతున్న గంజాయి నిల్వలే అందుకు నిదర్శనం. గంజాయి రవాణా స్టార్టింగ్ పాయింట్ నుంచి డెలివరీ పాయింట్ వరకు నేరుగా ఒకేసారి సరఫరా చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే నిత్యం వాటిపై నిఘా ఉండడం. విశాఖ నుంచి నేరుగా ఒక్కసారిగా తమిళనాడు లేదా కర్ణాటక లకు తరలించడం సాధ్యం కాకపోవడంతో నెల్లూరును స్టాక్ పాయింట్‌గా ఏర్పాటు చేసుకుని ఇక్కడి నుంచి అనువైన రోజున ఇతర రాష్ట్రాలకు తరలిస్తోంది గంజాయి మాఫియా. ఈ క్రమంలోనే పక్కా సమాచారం పోలీసులకు అందింది. ఇటీవల నెల్లూరు నగరంలో గంజాయి వాడకం ఎక్కువ కావడంతో నిత్యం ఏదో ఒకచోట అల్లర్లు, ఘర్షణలు, హత్యలకు కూడా దారి తీసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇందులో భయానకరమైన విషయం ఏంటంటే ఇటీవల కాలంలో విద్యార్థులు కూడా గంజాయి బానిసలుగా మారుతున్నారు. నెల్లూరు పోలీసులు నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో గంజాయి సేకరిస్తున్నది అధిక సంఖ్యలో విద్యార్థులుగా గుర్తించి పోలీసులే షాక్ అయ్యారు.నిత్యం నిఘా ఉంచిన గంజాయి విక్రయాలు ఎక్కడ జరుగుతున్నాయి. ఎక్కడినుంచి కొనుగోలు చేస్తున్నారు. గంజాయి సేవించడం అనేది ఎక్కడ జరుగుతుంది అన్న విషయంలో పోలీసులు చాలా రోజులుగా సమాచారం రాబట్ట లేకపోయారు. తాజాగా నెల్లూరు నగరంలోని మూతపడ్డ ట్రస్ట్ హాస్పిటల్ ఆవరణలో స్మైలింగ్ సహా గంజాయి సేవించే వారు అధికంగా వస్తూ పోతున్నట్లు గుర్తించారు. నేరుగా అక్కడకు పోలీసులు వెళ్లాలంటే దాడులకు తెగబడే అవకాశం ఉంది. అలాగని ఫార్మర్లను పంపిన కూడా ప్రమాదం. కాబట్టి అక్కడ గంజాయి జాడ నిర్ధారించుకునేందుకు నెల్లూరు పోలీసులు టెక్నాలజీని ఉపయోగించారు.డ్రోన్ల సాయంతో ఆ పరిసరాలన్నీ వీడియో రికార్డ్ చేసి అక్కడ అనుమానిత వ్యక్తులు వస్తూపోతుండడం అలాగే గంజాయి సేవిస్తున్న విషయాన్ని నిర్ధారించుకున్నాక పోలీసులు ఒక్కసారిగా రైడ్ నిర్వహించారు. గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఒకడు.. సజ్జా సాయి. ఆటోడ్రైవర్‌గా ఉన్న సాయి నెల్లూరులో గంజాయి పెడలర్ గా వ్యవహరిస్తున్నాడు. అజీజ్ అనే మరో వ్యక్తి ఒరిస్సా నుంచి భారీగా గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు విచారణలో తేల్చారు. ఇక తోసిఫ్ అనే వ్యక్తి ఈ ఇద్దరి నుంచి తీసుకుని గంజాయి అమ్ముకుంటున్న వ్యక్తిగా గుర్తించారు.పోలీసులు జరిపిన దాడుల్లో ముగ్గురి నుంచి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు నిత్యం గంజాయి సేవిస్తున్న వారిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్టు గుర్తించారు. వారందరికీ తల్లిదండ్రుల సమావేశంలో కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన వారిపై ఎవరెవరు అక్కడికి వచ్చి గంజాయి కొనుగోలు చేస్తున్నారో వారందరిపై కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు నెల్లూరు పోలీసులు

# షర్మిల దెబ్బకు కాంగ్రెస్ క్లీన్ బౌల్డ్

విజయవాడ, ఫిబ్రవరి 17, సహజంగా అధికారపార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. ప్రతిపక్షపార్టీలను ఎవరూ పట్టించుకోరు. అధికారంలో లేని వారిని విమర్శించి కూడా ప్రయోజనం లేదు. ఎందుకంటే వారు పవర్ లో లేరు కాబట్టి విమర్శలు చేసినా వారు చేసేది శూన్యమే. కానీ విచిత్రంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వం పట్ల సాఫ్ట్ కార్నర్ గా ఉండటం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. ఇలా అయితే ఉన్ననాలుగు ఓట్లు కూడా వచ్చే అవకాశం లేదని సొంత పార్టీ నేతలే అంటున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రఘువీరారెడ్డి, సాకే శైలజానాథ్, గిడుగు రుద్రరాజు వంటి వారు నాటి అధికార పార్టీనే లక్ష్యంగా చేసుకుని పోరాడిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలే గుర్తు చేస్తున్నారు.. కానీ వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ అయిన నాటి నుంచి తన సోదరుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. జగన్ పై ఎన్ని విమర్శలు చేసినా ఇప్పుడు ప్రయోజనం లేదు. ఎందుకంటే జగన్ అధికారంలో లేరు. ఆయనను విమర్శించినా జనం పెద్దగా పట్టించుకోరు. ఆయన చేతుల్లో ఏమీ లేదు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా ఓటమి పాలయి తన ఇంటికే పరిమితయ్యారు. అలాంటి జగన్ పై రోజూ విమర్శలు చేయడం వల్ల ఏం ప్రయోజనం చెల్లీ అంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. ఎన్నికల సమయంలో విమర్శలు చేసినా అర్థముంది. కానీ ఇప్పుడు జగన్ పై చేసే విమర్శలకు, ఆరోపణలకు విలువలేదన్న విషయం షర్మిలమ్మకు తెలియదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కానీ అవకాశమొచ్చినప్పుడల్లా జగన్ ను వైఎస్ షర్మిల విమర్శించడాన్ని ప్రజలు కూడా పార్టీ పరంగా చూడటం లేదు. ఇది వ్యక్తిగత ద్వేషంతోనే విమర్శలు చేస్తున్నారన్నది బలంగా ముద్రపడిపోయింది. జగన్ గత ఎన్నికలలో ఓటమి పాలయింది తన వల్లనే అనుకునే భ్రమలో షర్మిల ఉందని, దాని నుంచి బయటకు వస్తేనే కొంత పార్టీతో పాటు ఆమెకు కూడా ప్రయోజనం అని నెట్టింట ప్రశ్నిస్తున్నారు. చచ్చిన పామును ఇంకా ఎంతకొట్టినా ప్రయోజనం ఏముంటుందని వారు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ కు ఏపీలో ఒక్క శాతం ఓటు కూడా పెరగలేదు. ఎందరు పీసీసీ చీఫ్ లుగా మారినా కాంగ్రెస్ ను జనం ఆదరించలేదు. ఒక్క సీటును కూడా కాంగ్రెస్ పార్టీ గత మూడు ఎన్నికల్లో గెలుచుకోలేకపోయింది. పైగా వైఎస్ షర్మిల మిగిలిన పీసీసీ చీఫ్ లకు భిన్నంగా అధికార పార్టీ పట్ల మెతక వైఖరి తగదని సూచిస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించకపోగా, ప్రతపక్ష పార్టీపై చిందులు తొక్కినందున కాంగ్రెస్ తో పాటు కూటమి పార్టీలకు కూడా నష్టమేనని, అది జగన్ కు లాభిస్తుందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. కానీ షర్మిల మాత్రం తన తీరును మార్చుకోవడం లేదు. మీడియా సమావేశం పెట్టినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా అది జగన్ కు వ్యతిరేకంగానే ఉండటంతో పరోక్షంగా వైసీపీకి షర్మిల మేలు చేస్తున్నారన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మెతక వైఖరిని ప్రదర్శించినంత మాత్రాన ఓట్లు పెరుగతాయా? చెప్పు చెల్లీ అని కాంగ్రెస్ నేతలే ప్రశ్నిస్తున్నారు. మరి షర్మిలమ్మ దీనికి సమాధానం ఏంచెబుతారో చూడాలి.

# చింతమనేని చిరాకులేల...



ఏలూరు, ఫిబ్రవరి 17,దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఫైర్ బ్రాండ్ లీడర్. ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఉంటారు. ఆయన వివాదంలో లేకపోతేనే ఆశ్చర్యపోవాలి. అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని రూటే వేరు. తనపై అటెన్షన్ ఉండాలని చింతమనేని ఆకాంక్షిస్తారని భావించాలి. అందుకే తరచూ వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచి వినపడుతున్నాయి. చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి వచ్చారు నేతలకు దిశానిర్దేశం నాడు పార్టీని ఇబ్బందుల్లో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. అయినా తగ్గేదేలే అన్నట్లు ఆయన తీరు ఉంటుంది. చింతమనేని ప్రభాకర్ నిత్యం ప్రజల్లో ఉంటారు. అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ కొంత మంచిపేరు తెచ్చుకుంటారు. కానీ ఆ మంచి పేరు వివాదాలతోనే తనకు తానే చెరిపేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీని మాత్రమే నమ్ముకున్న చింతమనేని 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కూడా హాట్ కామెంట్స్ చేసి ఒకవర్గానికి దూరమయ్యారన్న వ్యాఖ్యలు పార్టీలో ఇప్పటికీ వినిపిస్తున్నాయ. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీనియర్ నేతగా ఉన్న ప్పటికీ ఆయనకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా పదవులు దక్కలేదు. 2009, 2014లో వరసగా దెందులూరు నియోజకవర్గం నుంచి గెలిచిన చింతమనేని ప్రభాకర్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినా పార్టీ కోసం జెండా వదలలేదు. కార్యకర్తలకు అండగా నిలబడటంలో ముందున్నారు. అనేక కేసులు తనపై నమోదవుతున్నా చింతమనేని ప్రభాకర్ బెదరలేదు. భయపడలేదు. అలాగే అధికార పార్టీకి తలవంచే నైజం కాదు. అదే చింతమనేని ప్రభాకర్ లో ప్లస్ పాయింట్ అని తెలుగు తమ్ముళ్లు అంటారు? తాజాగా మరో వివాదం... తాజాగా మరో వివాదం ఆయన తన నెత్తిమీదకు తెచ్చుకున్నారు. ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన చింతమనేని ప్రభాకర్ తనకారుకు అడ్డంగా నిలిపారని స్వయంగా తానే దిగి డ్రైవర్ ను దుర్భాషలాడిన వీడియో సామాజికమాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఆ వాహనం మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిది కావడంతోనే అసలు సమస్య. దీంతో పార్టీ అధినేత చంద్రబాబును కలసి జరిగిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభనేని వంశీ తర్వాత కొడాలి నాని కూడా జైలుకు వెళతారని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మరికొందరు నేతలు జైలుకు వెళతారన్న చింతమనేని అబ్బయ్య చౌదరి సాఫ్ట్ వేర్ కాదని, హార్డ్ వేర్ అని అన్నారు. మొత్తం మీద మరోసారి చింతమనేని వివాదానికి కేరాఫ్ అడ్రస్ గా మారడంతో పార్టీ నేతలు కూడా కొంత ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చింతమనేనికి క్లాస్ పీకినట్లు తెలిసింది.

# లోకేష్ కోసం పవన్ తగ్గుతున్నారా...

విజయవాడ, ఫిబ్రవరి 17,ఎం గా ఉంటే ఏ రేంజ్ పరిపాలన అందిస్తాడో అని అందరూ మాట్లాడుకున్నారు. కేవలం గ్రామా పంచాయితీలను అభివృద్ధి చేయడమే కాదు, రాష్ట్రము లో ఏ సమస్య ఎదురైనా పవన్ కళ్యాణ్ తన గళాన్ని వినిపిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించాడు. దీంతో తెలుగు దేశం పార్టీ క్యాడర్ లో, లీడర్స్ లో కాస్త అభద్రతా భావం కలిగింది.ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ పాలన ఏ స్థాయిలో ఉందో మనమంతా చూస్తూనే ఉన్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల సమయంలోనే ఆయన పాలనలో గ్రామా పంచాయితీలు 70 సంవత్సరాలుగా చూడని అద్భుతమైన పురోగతిని చూసింది. పవన్ కళ్యాణ్ లాంటి లీడర్ అధికారం లో ఉంటే ఇలాంటి అద్భుతాలే జరిగతాయని ప్రజలు మాట్లాడుకున్నారు,ఆయన ఇమేజ్ జనాల్లో విపరీతంగా పెరిగిపోయింది. డిప్యూటీ సీఎం గా ఉంటేనే ఇన్ని చేస్తున్నాడంటే, ఇక సీఎం గా ఉంటే ఏ రేంజ్ పరిపాలన అందిస్తాడో అని అందరూ మాట్లాడుకున్నారు. కేవలం గ్రామా పంచాయితీలను అభివృద్ధి చేయడమే కాదు, రాష్ట్రము లో ఏ సమస్య ఎదురైనా పవన్ కళ్యాణ్ తన గళాన్ని వినిపిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించాడు. దీంతో తెలుగు దేశం పార్టీ క్యాడర్ లో, లీడర్స్ లో కాస్త అభద్రతా భావం కలిగింది. క్రేజ్ మొత్తం కూటమి లో పవన్ కళ్యాణ్ కి మాత్రమే దక్కుతుంది, నారా లోకేష్ ని అసలు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు, తండ్రి చాటు బిడ్డగానే ఆయన మిగిలిపోయేలా ఉన్నాడు అంటూ టీడీపీ మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. దీంతో టీడీపీ క్యాడర్, టీడీపీ ఎమ్మెల్యే లు నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ బాగా పెరిగింది. సోషల్ మీడియా లో అటు టీడీపీ అభిమానుల మధ్య, ఇటు జనసేన అభిమానుల మధ్య ఈ అంశంపై పెద్ద ఎత్తున గొడవలు కూడా జరిగాయి. నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, కానీ పవన్ కళ్యాణ్ ని మాత్రం సీఎం చేయాలి అనే డిమాండ్ ని తెర మీదకు తీసుకొచ్చారు. ఈ అంశం ఇరు పార్టీల అదిష్టానాల వరకు వెళ్లడంతో వెంటనే స్పందించి ఫుల్ స్టాప్ పెట్టారు. పవన్ కళ్యాణ్ అయితే రిపబ్లిక్ డే రోజున అభిమానులు ఓర్పు వహించాలి అంటూ పెద్ద లేఖనే రాసుకొచ్చాడు.ఆరోజు నుండి వరుసగా 15 రోజుల పాటు పవన్ కళ్యాణ్ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. మళ్ళీ చాలా కాలం



తర్వాత ఇప్పుడు మళ్ళీ ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీ అయ్యాడు. ఈ 15 రోజులు ఎందుకు ఆయన అంత మౌనం వహించాడు?, నిజంగా ఆరోగ్యం బాగాలేక కనిపించలేదా, లేదా లోకేష్ ని హైలైట్ చేయడానికి, ఈయన లౌ ప్రొఫైల్ ఇక నుండి మైంటైన్ చేయాలనీ ఫిక్స్ అయ్యాడా? అనే సందేహాలు అభిమానుల్లో తలెత్తుతున్నాయి. నిన్న జరిగిన మ్యూజికల్ నైట్ లో పవన్ కళ్యాణ్ నారాలోకేష్ గురించి మాట్లాడుతూ 'ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తుని తీర్చి దిద్దడంలో కీలకమైన అడుగులు వేస్తున్న లోకేష్ గారికి' అంటూ సంబోదించాడు. ఇది పవన్ కళ్యాణ్ యాదృచ్ఛికంగా అన్న మాటలా?, లేకపోతే భవిష్యత్తులో మనం లోకేష్ ని మోయాలి అంటూ తన అభిమానులను ప్రిపేర్ చేయడానికి ఇప్పటి నుండే రెడీ చేస్తున్నాడా అనే సందేహిస్తున్నారు.ఓజీ క్రేజీ మాములుగా లేదుగాపవన్ కళ్యాణ్ నటిస్తున్న చిత్రాలలో ఓజీ క్రేజ్ రోజురోజుకి బౌండరీలు దాటుతుంది. ఆ సినిమా పేరు వినిపిస్తే చాలు, ఏ సభా ప్రాంగణం అయినా ప్రకంపనలతో హోరెత్తిపోతుంది. ఇంత క్రేజ్ ఒక సినిమాకి చూసి మన తెలుగు ఆడియన్స్ చాలా కాలమే అయ్యింది. 'పుష్ప 2?కి కూడా విడుదలకు ముందు ఈ స్థాయి క్రేజ్ ని చూడలేదు. సుజిత్ కి కేవలం రెండు సినిమాల అనుభవం మాత్రమే ఉంది. ఏ స్టార్ హీరో అయినా పెద్ద డైరెక్టర్ తో చేస్తే క్రేజ్ వస్తుంది, అది సహజం. కానీ పవన్ కళ్యాణ్, సుజిత్ తో సినిమాని ప్రకటించినా ఇంత క్రేజ్ రావడానికి ప్రధాన కారణం, నేటి తరం ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా పవన్ కళ్యాణ్ సినిమా తీస్తుండడం వల్లే. ఈమధ్య కాలంలో పవన్ కళ్యాణ్ ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లినా అభిమానులు ఓజీ, ఓజీ అని నినాదాలు చేయడం ఆయన్ని ఎంతగా ఇబ్బంది పెట్టాయో మన అందరికీ తెలిసిందే. విజయవాడ లో సీఎం చంద్రబాబు నాయుడుసతీమణి నారా భువనేశ్వరి గారి ఆద్వర్యం లో తలసేమియా వ్యాధి బాధితులకు సహాయం చేయడం కోసం , ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఒక మ్యూజిక్ నైట్ ని నిర్వహించారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఒక్క పైసా రెమ్యూనరేషన్ కూడా ఆశించకుండా, ఈ మ్యూజిక్ నైట్ ని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ పేరుతో నిర్వహించాడు. ఈ ఈవెంట్ కి సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఆయన కుటుంబ సభ్యులతో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. అయితే ఈ ;ప్రోగ్రాం మొత్తంలో పవన్ కళ్యాణ్ క్రేజ్ ఒక రేంజ్ లో డామినేట్ చేసింది

# ప్లాస్టిక్ బాక్సుల్లో ఆహారం తింటున్నారా? మీ ఆరోగ్యాన్ని దేవుడు కూడా కాపాడలేడు!



చెడు కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు చాలామందికి అతి పెద్ద సమస్యగా మారింది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి .ముఖ్యంగా గుండెపోటు, చెడు కొలెస్ట్రాల్ సమస్యతోనే వస్తుంది. మన ఆహారపు అలవాట్లు, జీవనశైలి, ఒత్తిడితో కూడుకున్న జీవితం వెరసి లెక్కకు మిక్కిలి చెడు కొలెస్ట్రాల్ తో బాధపడుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలలో ఆహారం ప్రస్తుతం మనం చాలా హానికరమైన పరిస్థితుల మధ్య బ్రతుకుతున్నాం. ప్రతి దానికి మనం ప్లాస్టిక్ ను ఎక్కువగా వినియోగించడం మన ఆరోగ్యానికి, మన మనుగడకే ముప్పు తెస్తుంది. ప్లాస్టిక్ టీ కప్పులు, సంచులు, డబ్బాలు, టిఫిన్ బాక్సులు ఇలా ఒకటేమిటి, ఎక్కడ చూసినా మనం ప్లాస్టిక్ నే ఉపయోగిస్తున్న పరిస్థితి ఉంది. అంతేకాదు బయట హోటల్స్ లో ఫుడ్ ఆర్డర్ పెట్టుకున్న ప్లాస్టిక్ డబ్బాలలో వారు వేడివేడి ఆహారాన్ని పంపిస్తున్నారు. ప్లాస్టిక్ కంటైనర్లో పెట్టిన ఆహారంతో పేగులు డ్యామేజ్ స్కూల్స్, కళాశాలలకు వెళ్లే చిన్నారులకు కూడా ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారాన్ని పెట్టి పంపిస్తున్న పరిస్థితి ఉంది. అయితే ప్లాస్టిక్ కంటైనర్లలో పెట్టిన వేడివేడి ఆహారాన్ని తినడం ఎంత మాత్రం మంచిది కాదని పరిశోధకులు చెబుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలలో ఉండే మైక్రో ప్లాస్టిక్ వేడివేడి ఆహారాన్ని అందులో వేసినప్పుడు ఆహారంలోకి చేరి మన ప్రేగులలోకి వెళుతుందని ఇది మన ప్రేగులలో సున్నితమైన పైపొరను డామేజ్ చేస్తుందని చెబుతున్నారు. గుండె జబ్బుల రిస్క్ ప్లాస్టిక్ కంటైనర్లలో తినడం కారణంగా కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ రిస్క్ కూడా అధికంగా ఉంటుందని చాలా మంది పరిశోధకులు వెల్లడించారు. ప్లాస్టిక్ కంటైనర్లలో ఫుడ్ తినడం కారణంగా రక్తప్రసరణ దెబ్బతింటుందని, ఫలితంగా గుండెజబ్బుల ప్రమాదం పెరుగుతుందని కూడా హెచ్చరిస్తున్నారు. ఎవరైతే గుండెజబ్బులతో బాధపడతారో వారు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా ఆపేయాలని కూడా చెబుతున్నారు. క్యాన్సర్ రిస్క్ ప్లాస్టిక్ బాక్స్ లో ఉండే మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి వెళితే క్యాన్సర్ వంటి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు.ప్లాస్టిక్ డబ్బాలలో తినే కంటే స్టెయిన్లెస్ స్టీల్ కంటైనర్లు ఆహారం పెట్టుకోవడానికి, తినడానికి చాలా మంచిదని చెబుతున్నారు. గ్లాస్ కంటైనర్లు వినియోగించినా మంచిదేనని చెబుతున్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కంటే కాపర్, స్టీల్ వాటర్ బాటిల్స్ వాడడం మంచిదని చెబుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా ఉండే టిఫిన్ బాక్స్ లను, కంటైనర్లను ఆహారాన్ని పెట్టుకోవడానికి తినడానికి వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

# ఆహారంలో దీనిని చేర్చుకుంటే రోగాలు పరార్!

చాలామంది రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉంటారు. నొప్పులు, వాపులు, జీర్ణ సమస్యలు ఇలా రకరకాల సమస్యలతో సతమతమవుతూ ఉంటారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఒక మంచి అద్భుతమైన పదార్థం . మీ ఆరోగ్యాన్ని పెంచడానికి ఇది ఎంతగానో దోహదం చేస్తుంది. ఇక ఆ పదార్థం ఏమిటి? దానిని ఎలా ఉపయోగించాలి? ప్రస్తుతం తెలుసుకుందాం. ఆహారంలో ఇంగువతో బోలెడు లాభాలు అనారోగ్యంతో బాధపడేవారు ఆహారంలో కొంచెం ఇంగువను చేర్చుకుంటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇంగువ ఆహారం రుచిని బాగా పెంచుతుంది. శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఇంగువ అనేక అద్భుత గుణాలున్న ఆయుర్వేద మొక్క నుండి తయారు చేస్తారు. ఫెరులా అని పిలిచే మొక్క కాండం, వేర్ల నుంచి వచ్చే రసంతో ఇంగువను తయారు చేస్తారు. ఇంగువతో నొప్పులు, వాపులు మాయం ఇంగువ పేగు కండరాలను బలోపేతం చేయడంలోనూ, గ్యాస్ సమస్యలను, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలోనూ ఎంతో బాగా పనిచేస్తుంది, నొప్పులు, వాపులు వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఇంగువ ఎంతో కీలక భూమిక పోషిస్తుంది. ఇంగువలో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల శరీరకణాలకు కలిగే నష్టం నుండి మనలను కాపాడతాయి. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం సాంప్రదాయ వైద్యంలో ఇంగువను ఆస్తమా, బ్రాంకైటిస్, దగ్గు వంటి సమస్యలను తగ్గించడానికి ఉపయోగిస్తారు. శ్వాసకోశ సమస్యలను తగ్గించటానికి ఇంగువ ఎంతగానో దోహదం చేస్తుంది. ఆహారంలో ఇంగువ తీసుకోవడం మాత్రమే కాదు, గోరువెచ్చని నీటితో కూడా ఇంగువను తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రతిరోజు మనం ఇంగువను తీసుకుంటే అది మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇంగువతో ఇన్ఫెక్షన్లు దూరం ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే అసౌకర్యాలను పరిష్కరించడంలో ఇంగువ ఎంతో బాగా పనిచేస్తుంది. ఇంగువలో ఉండే యాంటీ స్పాస్మోడిక్ లక్షణాలు మన గర్భాశయ కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఆహారంలో భాగంగా చేసుకుంటే అనేక అనారోగ్య సమస్యలకు చక్కని పరిష్కారం లభిస్తుంది.




# శృంగార సామర్థ్యం పెంచి, మూడొందల రోగాలను తగ్గించే ఆకు ఇదే.. వదిలిపెట్టొద్దు!


ప్రకృతిలో మనకు నిత్యం కనిపించే అనేక చెట్లు మనకు ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. అలా ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో ముఖ్యంగా మునగాకును గురించి తప్పక చెప్పుకోవాలి. మన ఆరోగ్యాన్ని బాగుచేసే సూపర్ గుణాలు మునగాకులో పుష్కలంగా ఉన్నాయి అంటే నమ్మి తీరాలి. మునగాకులో జబ్బులు తగ్గించే గొప్ప గుణాలు మునగాకులో 300 జబ్బులు నయం చేసే గొప్ప లక్షణాలు ఉన్నాయి అంటే అతిశయోక్తి కాదు. అంత గొప్ప గుణాలున్న మునగాకును చాలామంది ఆహారంలో భాగంగా చేర్చుకుంటున్నారు. మునగాకు గొప్పతనం తెలిసిన వారెవరు దానిని చాలా ముఖ్యమైన ఆహారంగా చూస్తారు. మునగాకు తో పచ్చడి, పప్పు ఇలా రకరకాలుగా మనం తినే ఆహారంలో చేర్చుకోవచ్చు. మునగాకును మన ఆహారంలో భాగంగా చేసుకుంటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.! మునగాకులో పుష్కలంగా పోషకాలు మునగాకులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. మునగాకులో చాలా ముఖ్యమైన విటమిన్లు, మినరల్స్ మన శరీరానికి కావలసిన ఖనిజలవణాలు ఉంటాయి. అలాగే పొటాషియం, కాల్షియం, ఐరన్, ప్రోటీన్, అమైనోయాసిడ్లు కూడా మునగాకులో ఉంటాయి. మునగాకులో అత్యధిక పోషకాలతో పాటు ఔషధ గుణాలు బాగా ఉండటంతో ఇది అద్భుతమైన మెడిసిన్ లాగా పని చేస్తుందని చెప్పొచ్చు. మునగాకుతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు మునగాకు అనేక రోగాలను నయం చేయడంలోనూ,మన శరీరంలో కండరాలకు శక్తిని ఇవ్వడంలోనూ బ్రహ్మాండంగా పనిచేస్తుంది. మన రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని రోగాల నుండి కాపాడుతుంది. రక్తపోటును మునగాకు గణనీయంగా తగ్గిస్తుంది. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లు, అద్భుత గుణాల వల్ల శరీరానికి మేలు జరుగుతుంది. మన శరీరంలో ఉన్న చెడు కొవ్వును కూడా బాగా మునగాకు తగ్గిస్తుంది. మునగాకుకు రక్త నాళాలలో పేరుకుపోయిన కొవ్వును సైతం కరిగించే సామర్థ్యం ఉంది. డయాబెటిస్ కంట్రోల్.. నొప్పులు, వాపులకు చెక్ మునగాకుతో రక్తంలో చక్కెరను తగ్గించవచ్చు. డయాబెటిస్ ను అదుపులోకి తీసుకురావడంలో మునగాకు చాలా బాగా పని చేస్తుంది. మునగాకు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. మునగాకు నొప్పులు, వాపులు, గాయాలను తగ్గిస్తుంది. మునగాకు మన మెదడులోని ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యానికి కారణమవుతుంది. కంటి చూపు మందగించిన వారిలోనూ మునగాకు కంటి చూపుని మెరుగుపరచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందికిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తప్పనిసరి.. మిస్ చేశారో మీ జీవితం ముగిసినట్లే!" మునగాకుతో శృంగార సామర్థ్యం పెంపు మునగాకు మగవారిలో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. వారానికి కనీసం రెండుసార్లు ఏదో ఒక రూపంలో మునగాకును తీసుకుంటే ఆరోగ్యానికి తిరుగుండదని చెప్తారు. ఎన్నో గొప్ప పోషకాలు, గొప్ప ఆరోగ్య గుణాలు ఉన్న మునగాకును ఆహారంలో భాగం చేసుకోండి. సంతోషంగా జీవించండి.



# మూత్రంలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే అలెర్ట్!

మూత్ర విసర్జన ప్రతి మనిషికి చాలా ముఖ్యమైనది. మూత్రం రావడం, మూత్రం యొక్క పరిమాణం, దాని స్వభావం, మూత్రం యొక్క రంగు బట్టి మూత్ర విసర్జనను కొన్ని రకాలుగా వర్గీకరించారు. మూత్రం లక్షణాలను బట్టి మూత్ర విసర్జన సమస్యలను కూడా గుర్తించవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. అతి మూత్ర విసర్జన సమస్య చాలామందికి మూత్రం ఎక్కువగా వస్తూ ఉంటుంది. ఇలా మూత్రం ఎక్కువగా రావడాన్ని పాలీ యూరియా అంటారు. మూత్రం అతిగా రావడం, పదేపదే ముత్రానికి వెళ్లాల్సి రావడం, మూత్రం పరిమాణం కూడా ఎక్కువగా ఉండటం వంటి లక్షణాలను పాలి యూరియా అంటారు. ఈ సమస్య ఎక్కువగా ఉన్నవారు డయాబెటిస్ బాధితులుగా మారతారు.! తక్కువ మూత్ర విసర్జన సమస్య మూత్రం తక్కువగా రావడాన్ని అనురియా అని చెబుతారు. అంటే ఒక మనిషి శరీరంలో ఒక రోజు తయారు కావలసిన మూత్రం కంటే తక్కువ మూత్రం తయారు అయితే ఆ పరిస్థితిని అనురియా అంటారు. అయితే మూత్రం తక్కువ రావడం శరీరం యొక్క డీహైడ్రేషన్ ను సూచిస్తుంది. ఇది కూడా అనారోగ్య సమస్య గానే పరిగణించాలి. మూత్రంలో అల్బుమిన్ అనే ప్రోటీన్ పోవటం శరీరంలోని వ్యర్థ పదార్థాలు పోవాలంటే ప్రతిరోజు మన శరీరంలో 300 నుండి 500 మిల్లీమీటర్ల మూత్రం తయారు కావాలి. అంతకంటే తగ్గితే దానిని అనురియాగా పరిగణించాలి. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. మూత్రంలో అల్బుమిన్ అనే ప్రోటీన్ పదార్థం పోవడాన్ని అల్బుమినూరియా అంటారు. ఈ సమస్య నెఫ్రైటిస్, డయాబెటిస్, నెఫ్రోటిక్ సిండ్రోమ్, కొంతమందికి కాన్పుకు ముందు వచ్చే గుర్రపు వాతం వంటి సమస్యలతో వస్తుంది. 5 5 మూత్రంలో గ్లూకోజ్, రక్తం పోతే మనిషి శరీరంలో రక్తంలో ఎక్కువ గ్లూకోజ్ ఉంటే మూత్రంలో కూడా గ్లూకోజ్ పోయే పరిస్థితిని గ్లైకోసూరియా అంటారు. ఇక మూత్రంలో రక్తం పోయే పరిస్థితి ఉంటే దానిని హేమచురియా అంటారు. మూత్రపిండంలో రాళ్లు ఉంటే, మూత్రనాళాలకు గాయాలు అయితే లేదా ఏదైనా ఇన్ఫెక్షన్లు వస్తే ఈ సమస్య వస్తుంది. ఇక పుట్టుకతోనే మూత్రపిండాలు జబ్బుల వల్ల, మూత్రపిండాల క్యాన్సర్, ప్రోస్టేట్ సమస్యలు, చికిత్సల కారణంగా కూడా హెమచురియా వస్తుంది. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "జుట్టు రాలడానికి అసలు కారణం ఇదే? వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలో తెలుసా?" మూత్రంలో చీము, అనేక మూత్ర సమస్యలు మూత్రంలో చీము పోయే పరిస్థితిని పయూరియా అంటారు. ఇలాంటి పరిస్థితి ఉన్నప్పుడు నడుం నొప్పి, మూత్రం పోసే సమయంలో విపరీతమైన నొప్పి వస్తాయి. ఇది మాత్రమే కాకుండా మూత్రం రంగును బట్టి దాని కల్చర్ ను బట్టి, మూత్రం యొక్క సెన్సిటివిటీని బట్టి మూత్ర సమస్యలను నిర్ధారిస్తారు . ఇక ఇటువంటి అనేక మూత్ర సమస్యలకు నిర్దిష్ట కారణాలను గుర్తించి తదనుగుణంగా చికిత్స చేయాల్సి ఉంటుంది.






# పవన్ తో మరో సమస్య.. వీరమల్లు మళ్ళీ అనుమానమే?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా క్రిష్/జ్యోతిక్రిష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న హరి హర వీరమల్లు సినిమాపై ఫ్యాన్స్ లో అయితే అంచనాలు గట్టిగానే ఉన్నాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం మొదట ఏడాది క్రితమే విడుదల కావాల్సి ఉండగా, అనేక కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు మార్చి 28 అని విడుదల తేదీను చిత్రయూనిట్ ఖరారు చేసినా, తాజా పరిస్థితులు చూస్తే మరోసారి ఈ సినిమా వాయిదా పడే ఛాన్స్ ఉండదని పరిశ్రమ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రీ-రికార్డింగ్‌తో సహా మొత్తం ప్రీ ప్రొడక్షన్ పనులు సెట్ అయ్యాయి. అయితే, సినిమా మొత్తం రెడీ అయినా ఒక కీలక సన్నివేశం చిత్రీకరించాల్సి ఉంది. ఈ సీన్ సినిమా మొత్తానికి కీలకమన్న విషయం బలంగా వినిపిస్తోంది. ఈ సన్నివేశం లేకుండా సినిమా పూర్తి అవ్వదని చిత్రబృందం స్పష్టంగా తెలిపింది. కానీ, దీనికోసం పవన్ కళ్యాణ్ డేట్లు ఇప్పట్లో దొరకేలా కనిపించట్లేదు. ఆయన ప్రస్తుతం పూర్తిగా రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. ఈనెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ తరపున కీలకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో రాజకీయ విధుల కోసం పూర్తిగా సమయం కేటాయించాల్సి ఉంటుంది. అసెంబ్లీ సమావేశాలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉండటంతో, సినిమాకు పవన్ ఏ స్థాయిలో సమయం కేటాయిస్తారనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముందుగా మార్చి రెండో వారం వరకు షూటింగ్‌కి డేట్స్ ఇస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు సమాచారం. కానీ, రాజకీయ పరిస్థితుల కారణంగా ఆ షెడ్యూల్‌లో మార్పులు రావచ్చు. ఒకవేళ ఆయన అప్పటికే చెప్పినట్లుగా డేట్స్ ఇచ్చినా, అనుకున్న టైంలో షూటింగ్ పూర్తి అవుతుందా అనేది ప్రశ్నగా మారింది. పవన్ షెడ్యూల్ లేట్ అయితే సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. చిత్ర యూనిట్ మాత్రం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ, పవన్ సినిమాకు అంత సమయం కేటాయించలేకపోతే, సినిమాను మరోసారి వెనక్కి జరపాల్సి రావొచ్చని ఫిల్మ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా మళ్లీ వాయిదా పడితే అభిమానుల్లో నిరాశ పెరుగుతుందని మేకర్స్ కూడా బాగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి, హరి హర వీరమల్లు విడుదల గడువు దగ్గర పడుతున్నప్పటికీ, పవన్ కళ్యాణ్ డేట్స్ సమస్య సినిమా షెడ్యూల్‌పై ప్రభావం చూపిస్తోంది. పవన్ రాజకీయ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుంటూ, ఆయన ఎప్పుడు షూటింగ్‌కి వస్తారనే విషయాన్ని అనుసరించి సినిమా ఫైనల్ షెడ్యూల్ ప్లాన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక మార్చి 28న విడుదల సాధ్యమా? లేక మరోసారి వాయిదా పడతుందా? అనేది త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# మనీ హీస్ట్ రేంజ్ లో సూర్య .. మరో హీరో కూడా?

సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకమైన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న కోలీవుడ్ స్టార్ సూర్య, చాలా కాలం తరువాత తెలుగు దర్శకుడితో కలిసి వర్క్ చేయబోతున్నాడు. గతంలో రామ్ గోపాల్ వర్మ రక్తచరిత్ర లో కనిపించిన సూర్య మళ్ళీ ఇన్నాళ్ళకు డైరెక్ట్ తెలుగు సినిమా చేయబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే తెలుగులో పలు డబ్బింగ్ సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న ఈ నటుడు, ఇక స్ట్రైట్ తెలుగు మూవీ కోసం సిద్ధమవుతున్నారని టాలీవుడ్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం వెంకీ అట్లూరి దర్శకత్వం వహించనున్నారని, దీనిని సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించనుందని సమాచారం. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయినట్లు తెలుస్తుండగా, ఇది దొంగతనంపై ఆధారపడిన యాక్షన్ థ్రిల్లర్ కథాంశమని టాక్. కొంతమంది దీనిని మనీ హీస్ట్ వెబ్‌సిరీస్ తరహాలో ఉంటుందని అభివర్ణిస్తున్నారు. అయితే, ఈ కథ కేవలం బ్యాంక్ రాబరీకి మాత్రమే పరిమితం కాకుండా, ఆసక్తికరమైన అనేక ట్విస్ట్‌లు, భారీ యాక్షన్ ఎలిమెంట్స్ కలిగి ఉంటుందని టాక్ వినిపిస్తోంది. సూర్యకు తగిన విధంగా వెంకీ అట్లూరి స్క్రిప్ట్‌ను మలచారని, ఇది ఆయన కెరీర్‌లో మరో బిగ్ మూవీగా నిలిచే అవకాశం ఉందని అంటున్నారు. ఈ సినిమా మల్టీస్టారర్ కానున్నట్లు మరో ఆసక్తికరమైన వార్త బయటకొచ్చింది. ఇప్పటికే వెంకీ అట్లూరి ధనుష్, దుల్కర్ సల్మాన్ వంటి స్టార్ హీరోలతో పనిచేశారు. ఇప్పుడు వారిలో ఎవరో ఒకరు ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు నిర్మాత నాగవంశీ మాత్రం తెలుగు నటుడిని కూడా ఈ చిత్రంలో భాగం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇది నిజమైతే, తెలుగు ప్రేక్షకులకు ఈ మల్టీస్టారర్ మరింత ఆసక్తికరంగా మారనుంది. ఇదే సమయంలో, చందూ మొండేటి కూడా సూర్య కోసం ఓ భారీ ప్రాజెక్ట్ సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల తండేల్ సినిమాతో మరో హిట్ అందుకున్న ఈ దర్శకుడు, ఇప్పుడు సూర్య కోసం ఓ హిస్టారికల్ సబ్జెక్ట్ రెడీ చేసినట్లు సమాచారం. ంఈ ప్రాజెక్ట్‌కు గీతా ఆర్ట్స్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించనున్నారని టాలీవుడ్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఒకవేళ ఇది ఓకే అయితే, సూర్య తెలుగులో రెండు సినిమాలతో వరుసగా ప్రేక్షకులను అలరించబోతున్నాడని చెప్పొచ్చు. అయితే వెంకీ అట్లూరి సినిమా ముందు సెట్స్ పైకి వెళ్లనుందా? లేక చందూ మొండేటి ప్రాజెక్ట్ ముందు స్టార్ట్ అవుతుందా? అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. అలాగే, మల్టీస్టారర్ కాన్సెప్ట్ ఎంత వరకు ముందుకు వెళ్తుందనేది చూడాలి. త్వరలోనే అధికారిక ప్రకటన రావచ్చని సమాచారం.



# వాళ్ల సినిమాలకు లాజిక్ అవసరం లేదంటున్న కరణ్ జోహార్



బాహుబలి దర్శకత్వంలో వచ్చిన రెండు పార్టులను హిందీలో రిలీజ్ చేసి కరణ్ జోహార్ ఎంతో లాభం పొందాడు. అప్పట్నుంచి వారిద్దరి మధ్య మంచి అనుబంధముంది. గతంలో రాజమౌళిని ఓ సారి మొఘల్ ఎ అజామ్ తీసిన లెజెండరీ దర్శకుడు ఆసిఫ్ తో పోల్చి, ఈ జెనరేషన్ లో రాజమౌళిని మించిన డైరెక్టర్ లేడని కరణ్ జోహార్ తేల్చి చెప్పాడు. రాజమౌళి లాంటి గొప్ప మేధావితో కలిసి వర్క్ చేసినందుకు ఎంతో గర్వంగా ఉందని, కచ్చితంగా ఈ తరంలో రాజమౌళినే బెస్ట్ డైరెక్టర్ అని, ఆయన్ని మ్యాన్ ఆఫ్ ది డికేడ్ అని ప్రశంసించాడు కరణ్. అయితే ఇప్పుడు మరోసారి రాజమౌళి గురించి కరణ్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. గొప్ప సినిమాలకు లాజిక్ తో పన్లేదని, అలాంటి సినిమాలు రాజమౌళి తీశాడని కరణ్ చెప్పాడు. డైరెక్టర్ తన సినిమాను నమ్మి నమ్మకంగా ఉంటే సినిమా కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందని.. రాజమౌళి, సందీప్ రెడ్డి వంగా, అనిల్ శర్మ అలాంటి సినిమాలు తీశారని కరణ్ జోహార్ తెలిపాడు. గొప్ప డైరెక్టర్ సినిమాల విషయాల్లో లాజిక్ కంటే నమ్మకమే ఎక్కువగా వర్కవుట్ అవుతుందని కరణ్ ఈ సందర్భంగా చెప్పాడు. రాజమౌళి సినిమాలను గమనిస్తే ఆయన సినిమాల్లో లాజిక్ గురించి ఆడియన్స్ ఎప్పుడూ ఆలోచించరని, కనీసం మాట్లాడుకోరని, ఆయనకు తన కథపై ఎంతో నమ్మకముంటుందని, అందుకే ఎలాంటి సీన్ ను అయినా ఆడియన్స్ కు నమ్మకం కలిగేలా తీయగలడని కరణ్ తెలిపాడు. ఆర్ఆర్ఆర్, యానిమల్, గదర్ లాంటి సినిమాలకు కూడా ఇదే వర్తించిందని చెప్పాడు కరణ్. ఆ సినిమాలు హిట్ అవడానికి కంటెంట్ తో పాటూ ఆడియన్స్ కు డైరెక్టర్లపై ఉన్న నమ్మకం, డైరెక్టర్లకు కథపై ఉన్న నమ్మకం కూడా కారణాలని కరణ్ జోహార్ అభిప్రాయపడ్డాడు. సినిమాను ఎంటర్టైన్మెంట్ కోసం మాత్రమే చూడాలని లాజిక్స్ గురించి ఆలోచించడం వల్ల ఎలాంటి ఉపయోగముండదని కరణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరవుతున్నాయి.

# సలార్ రికార్డ్ బ్రేకింగ్.. 366 రోజులు ట్రెండింగ్ ‘



‘సలార్– పార్ట్ 1‘ అద్భుతమైన విజయం తర్వాత ‘సలార్ పార్ట్ 2: శౌర్యంగ పర్వం‘ రాక కోసం అభిమానులు ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తున్న సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీలో రెండవ భాగం 2026 లో వెండితెరపైకి వచ్చే అవకాశం ఉంది. ఈ భారీ యాక్షన్ చిత్రం కోసం హోంబలే బ్యానర్ అత్యంత భారీ బడ్జెట్ ని వెచ్చించనుందని టాక్ వినిపిస్తోంది. సలార్, కల్కి 2898 ఏడి సంచలన విజయాలతో ఫుల్ జోష్ మీద ఉన్న ప్రభాస్ ప్రస్తుతం వరుసగా రెండు చిత్రాల్లో నటిస్తున్నాడు. ఆ రెండూ రిలీజయ్యే క్రమంలోనే అతడు సలార్ 2 పైనా ఫోకస్ చేయనున్నాడు. ఇలాంటి సమయంలో సలార్ బృందానికి, ప్రభాస్ అభిమానులకు గుడ్ న్యూస్ అందింది. సలార్ బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించడంలోనే కాదు, ఈ సినిమా అద్భుతమైన థియేటర్ రన్ తర్వాత ిులోను 366 రోజుల నిరంతరం ట్రెండింగ్ ద్వారా ప్రత్యేకమైన ముద్ర వేసింది. జియో హాట్‌స్టార్ లో సలార్: సీజ్ ఫైర్ ఆదరణకు ఫిదా అయిన ప్రభాస్ దీనిపై స్పందిస్తూ.. “త్వరలో ఖాన్సార్‌లో అడుగు పెట్టడానికి వేచి ఉండలేను“ అని ఆనందం వ్యక్తం చేశారు. మునుపెన్నడూ లేని విధంగా పాలన... చసలార్ జియో హాట్ స్టార్ లో ట్రెండింగ్‌లో ఉంది.. సంవత్సర కాలంగా ఆధిపత్యం చెలాయిస్తోంది అని హోంబలే సంస్థ సోషల్ మీడియాల్లో ఆనందం వ్యక్తం చేసింది. సలార్ హిందీ వెర్షన్ సైతం 3కోట్ల (30 మిలియన్ల) వీక్షణలతో సంచలనం సృష్టించింది. ఈ చిత్రం ిులో టాప్ ట్రెండింగ్ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. రాజులు రాజ్యాలు అంతరించిపోయినా ఖాన్సార్ ప్రపంచంలో సరికొత్త రాజ్యాన్ని సృష్టించిన ప్రశాంత్ నీల్.. భారీ యాక్షన్ ని సృష్టించేందుకు ఎమోషన్స్ ని పెంచేందుకు అవకాశం ఉన్న ప్రతి అంశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు.

# జర్నలిస్ట్ రామారావు పైన దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి...

**జర్నలిస్టులపైన భౌతిక దాడులను నియంత్రించండి..**

**ముక్త కంఠంతో దాడులను ఖండించిన వర్కింగ్ జర్నలిస్టులు..**

తెలుగు వార్తతేదీ :17-02-2025, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం ప్రజాశక్తి విలేకరి రామారావు పైన జరిగిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడ్డ వారిని అరెస్ట్ చేయాలని సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన వర్కింగ్ జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు రామారావు పై జరిగిన దాడిని అడిషనల్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ తరహా దాడులే నంద్యాల జిల్లాలో కూడా అక్కడక్కడ జరుగుతున్నాయని దాడులను నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు అడిషనల్ ఎస్పీని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లాలో మక్కువ మండలం ప్రజాశక్తి విలేఖరి రామారావు అక్కడ జరుగుతున్న సంఘటనల పైన, అవినీతి అక్రమాల పైన వార్తలు రాసినందుకు స్థానిక మండల టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు విలేకరిని పిలిపించి దాడి చేసి, మాపైన వార్తలు రాస్తే నిన్ను చంపుతామని బెదిరించారన్నారు. తక్షణమే గల్ల వేణుగోపాలనాయుడు పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జర్నలిస్టులకు రక్షణ కల్పిస్తామని, జర్నలిస్టులను స్వేచ్ఛగా వార్తలు రాసుకునేలా వాతావరణాన్ని కల్పించాలని, ఎక్కడ కూడా టిడిపి నాయకులు కార్యకర్తలు దాడులు చేయొద్దని ఒకవైపు చెప్తుంటే, మరోవైపు స్థానిక నాయకులు ఎమ్మెల్యేలు జర్నలిస్టులను భయభ్రాంతులకు చేసి వారి ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జర్నలిస్టులపై దాడులు చేయడం మానుకోవాలని, స్వేచ్ఛగా నిర్భయంగా వార్తలు రాసుకునేలా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని, జర్నలిస్టుల రక్షణ కోసం దాడుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు కోరారు. అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబుకు వినతిపత్రం సమర్పించిన వారిలో ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ మౌలాలి, సస్య టీవీ బ్యూరో మధు, 10 టీవీ రిపోర్టర్ చంటి సాక్షి టీవీ స్టాఫ్ రిపోర్టర్ ప్రదీప్, మహా టీవీ స్టాఫ్ రిపోర్టర్ కుమార్ 6 టీవీ స్టాఫ్ రిపోర్ట్ శరత్, ఐ న్యూస్ ఛానల్ రిపోర్టర్ సురేష్,రాజ్ న్యూస్ విజయ్,ఆర్ కే 9 న్యూస్ స్టాఫర్ శివరాం,జీ న్యూస్ రిపోర్టర్ గణేష్,సాక్షి వీడియో జర్నలిస్ట్ రఘు,ఆంధ్ర ప్రభ విలేకరి అరుణ్, ప్రజా రిపబ్లిక్ బ్యూరో రాజశేఖర్ రెడ్డి, మన దండోరా స్టాఫ్ రిపోర్టర్ జాషువా బాబు, ఎం రాజు,తెలుగు వార్త విలేకరి ప్రియాంక, సీమ రత్నం పత్రిక విలేకరి లక్ష్మి,వి వి డి ఛానల్ రిపోర్టర్ అల్లాబకష్ తదితరులు పాల్గొన్నారు..

# పరిశ్రమల్లో భద్రతపై కఠిన చర్యలుప్రమాదాల నివారణకు పరిశ్రమల్లో తనిఖీలు

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఫుండ్కర్**

శ్రీకాకుళంఫిబ్రవరి 17:జిల్లాలోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలును కఠినంగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. పారిశ్రామిక యూనిట్లలో రసాయన ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఆయన స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా సంక్షోభ నిర్వహణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అమోనియా, క్లోరిన్, ఎల్పీజీ, బ్యూటెన్ వంటి మండే స్వభావం ఉన్న వాయువులను పెద్ద పరిమాణంలో వినియోగించే పరిశ్రమల్లో కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలు ఉండాలన్నారు. తరచూ మాక్ డ్రిల్ నిర్వహించాలని, విష వాయువులు వెలువడే పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు భద్రతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే పూర్తి చేసిన తనిఖీల నివేదిక ఆధారంగా అన్ని పరిశ్రమలు మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా సంక్షోభ నిర్వహణ కమిటీ జిల్లా స్థాయిలో సమర్థవంతమైన విపత్తు నిర్వహణ అలాగే సంక్షోభ ప్రతిస్పందనకు పూర్తి బాధ్యత వహిస్తుందని చెప్పారు. ప్రణాళిక విభాగం, సెర్చ్, రెస్క్యూ యూనిట్, ఉపశమనం, పునరావాసం, కమ్యూనికేషన్, రవాణా, లాజిస్టిక్, చివరిగా అత్యవసర సమయంలో అన్ని వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయడం, ఆసుపత్రిలో మందులు, సిబ్బంది, అంబులెన్స్ అవసరమైన ఇతర సదుపాయాలు ఉండాలనే అంశాలపై సమీక్ష చేశారు.ఈ సమావేశంలో కలెక్టర్ పరిశ్రమల యాజమాన్యాలకు భద్రతా ప్రమాణాలపై పలు సూచనలు చేశారు.డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాంబాబు, జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి మోహనరావు, జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారి కే.చెన్నకేశవరావు, సివిల్ డిఫెన్స్ ఆఫీసర్ కే. పద్మలత, డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్ జె.సర్కార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి కరుణశ్రీ, విపత్తుల నిర్వహణ డిపిఎం పి.రాము, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉమా మహేశ్వరరావు, డిఎంహెచ్ఓ బాలకృష్ణ, ఇంకా రెడ్డిస్ లాబొరేటరీస్, యునైటెడ్ బ్రేవరెస్, నాగార్జున అగ్రికెమ్, అరబిందో ఫార్మా, ఆంధ్రా ఆర్గానిక్, స్మార్ట్ కెమ్ టెక్నాలజీ, విశాఖ డెయిరీ, సరాఖ లాబ్ తదితర పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.






# సైబర్ నేరాల నివారణకు ' నేను సైబర్ స్మార్ట్ ' అవగాహన కార్యక్రమం ప్రారంభించిన ఎపి పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీ టీజీ భరత్,

**జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

కర్నూలు(విజయ సారథి):సైబర్ నేరాల నివారణకు, అవగాహన కు పోస్టర్స్ , వీడియోలు ఆవిష్కరణ చేసిన. మంత్రి, జిల్లా ఎస్పీలు.సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి . రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలో, పట్టణాలు, గ్రామాలలో అవగాహన సదస్సులు .ఇటీవల సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల నివారణకు ఈరోజు కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో కర్నూలు ఆర్ ఎస్ రోడ్డులోని స్థానిక కె వి ఆర్ కళాశాల లో విద్యార్థినిలకు ' నేను సైబర్ స్మార్ట్ ' అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఎపి పరిశ్రమలు ల వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు సోమవారం తెలిపారు. వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన సైబర్ నేరాల లఘు చిత్రాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఎపి పరిశ్రమలు ల వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ గారు , జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు సైబర్ నేరాల పోస్టర్లను, వీడియోలను ఆవిష్కరించారు.సైబర్ నేరాల అవగాహన పోస్టర్లను, వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎపి పరిశ్రమలు ల వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గారు మాట్లాడుతూ ...సైబర్ నేరాల బారిన పడకుండా ముఖ్యంగా మహిళలు, యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. కస్టమ్స్ అధికారులమని, పోలీసు, బ్యాంకు అధికారులమని నిజంగా , స్వయంగా మాట్లాడినట్లు మోసాలకు పాల్పడతున్నారన్నారు. ఫేక్ కాల్స్ అయినప్పటికి అది నిజమని నమ్మి మోస పోతున్నారన్నారు. బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేయడానికి సైబర్ నేరగాళ్ళు ప్రయత్నిస్తుంటారని, స్ట్రాంగ్ పాస్ వర్డ్స్ ఉంచుకోవాలన్నారు. ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, వంటి సోషల్ మిడియాలలో జాగ్రత్త గా ఉండాలన్నారు.నిజమైన ఫోటోలు, ఫేక్ ఫోటోలు గుర్తుపట్టలేనంతగా మార్ఫింగ్ చేసి మోసాలు చేస్తున్నారన్నారు. విద్యార్థినులు చదువు పై శ్రద్ధ వహించాలన్నారు. పోటీతత్వం ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండి, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మాట్లాడుతూ ...ఇటీవల కాలంలో ప్రస్తుత సమాజంలో స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా అవుతున్నాయి. టెక్నాలజీ పెరగడంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్ , కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు , కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, జాబ్ ఇస్తామని చెప్పి అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారన్నారు. 1) డిజిటల్ అరెస్టు, 2) కెవైసి - ఓటిపి ఫ్రాడ్స్, 3) జాబ్ ఫ్రాడ్స్ , 4) ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్స్ వంటి లఘు చిత్రాల ద్వారా జిల్లా వ్యాప్తంగా రేపటి నుండి విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, పట్టణాలు, గ్రామాలలో సైబర్ నేరాల




బారిన పడకుండా సైబర్ నేరాల గురించి ప్రజలకు, విద్యార్డులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ ఇ.ఎవతీఇతీతిఎవ.ఙనీల.తిని లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు కెవి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వి వి సుబ్రమణ్య కుమార్, క్లస్టర్ యూనివర్సిటి వైస్ చాన్సలర్ డి వి ఆర్ సాయి గోపాల్ , క్లస్టర్ యూనివర్సిటి రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు పట్టణ పోలీసు అధికారులు మరియు సైబర్ ల్యాబ్ సిబ్బంది , కెవిఆర్ కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మాది అభివృద్ధి చేసే ప్రభుత్వం:మంత్రి టి.జి. భరత్

**రూ.28.12 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ**

**స్కాడ వ్యవస్థ నిర్వహణ కేంద్రం ప్రారంభం**

**ట్రిపుల్ ఐటీకు తాగునీరు అందించే పంపింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన**

కర్నూలు(విజయ సారథి):సమాజంలో మారుతున్న కాలానికనుగుణంగా అధునాతన సాంకేతిక సేవల వినియోగంతో, కష్టతరమైన సమస్యలను సైతం వేగవంతంగా పరిష్కరించవచ్చని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ అన్నారు. సోమవారం రూ.28.12 కోట్లకు సంబంధించి కీలకమైన అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషాతో పాటు మేయర్ బి.వై రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబుతో కలిసి మంత్రి భూమిపూజ చేశారు. అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రం వద్ద రూ.4.62 కోట్లతో నీటి వ్యవస్థ నిర్వహణకు సంబంధించి పర్యవేక్షక వ్యవస్థ, సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్ (స్కాడ) ను, రూ.1.5 కోట్లతో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 3 శుభ్రత పనుల యంత్రాల వాహనాలు, 2 చెత్త సేకరణ ఎలక్ట్రికల్ వాహనాలను ప్రారంభించారు. అదేవిధంగా జగన్నాథ గట్టు మీదున్న ట్రిపుల్ ఐటీకి, కల్లూరు ప్రాంతంలో వివిధ ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు, వీకర్ సెక్షన్ కాలనీలోని పుచ్చలపల్లి సుందరయ్య పార్క్ వద్ద రూ.22 కోట్లతో 12 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, సంపు, పంపింగ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ఎనిమిది నెలలుగా నగరంలో దశాబ్దాల నుండి ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కల్లూరు ప్రాంతంలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి గత ప్రభుత్వంలో నామమాత్రపు జీవో జారీ చేశారని, బడ్జెట్ లేకుండా టెండర్ పిలిచేవారని విమర్శించారు. చిత్తశుద్ధితో నిజంగా కృషి చేసింటే ఈపాటికి పనులు పూర్తి అయ్యేవని, అయితే గత ప్రభుత్వంలో అది జరగలేదన్నారు. నగరానికి చుట్టూ నదులు ఉన్న నగర ప్రజలకు నీటి సమస్య తప్పలేదని, నూతన కాలనీల్లో నీటి సమస్య అధికంగా ఉందన్నారు. దీని పరిష్కారం కోసం పాణ్యం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకున్నారని, సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు అర్థం చేసుకుని, ఆర్థిక ఇబ్బందుల్లో సైతం రూ.22 కోట్లు మంజూరు చేశారని, అందుకు ఎమ్మెల్యేకు, సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. స్కాడ వ్యవస్థ సైతం గత ప్రభుత్వంలో ప్రచార ఆర్భాటం చేశారని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే దీనిని తాత్కాలిక వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అమలు చేస్తున్న విధంగా భవిష్యత్తులో దీనిని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల నీటి ప్రవాహం, నీరు ఎక్కడెక్కడికి ఎంత వెళ్తున్నాయి, ఔట్ ఫ్లో, ఇన్ ఫ్లో, పైపు లీకేజీ వంటి వివరాలను స్కాడ నిరంతర పర్యవేక్షణ వల్ల వెంటనే తెలుసుకోవచ్చని తెలిపారు. ఫలితంగా రోజువారీ తాగునీటి అవసరాలు, పరిష్కారాలు కనుకొవచ్చని, ఇవి మంచి సత్ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్నూలు నగర పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య పరిష్కరించే బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని, కచ్చితంగా పరిష్కరిస్తామని తెలిపారు.పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం



వచ్చిన తర్వాత ట్రిపుల్ ఐటీ డిఎం యూనివర్సిటీకి త్రాగునీటి సౌకర్యం కోసం రూ.22 కోట్ల రూపాయల వ్యయంతో పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పనులకు అనుమతులు మాత్రమే మంజూరు చేశారని, నిధులు మాత్రం విడుదల చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే దీనిని ప్రారంభించడం జరిగిందన్నారు. ఫలితంగా కల్లూరు వార్డులలో త్రాగునీటి సమస్యను నివారించవచ్చన్నారు. అదేవిధంగా స్కాడ ఏర్పాటు వల్ల తాగునీరు ట్యాంకులను ఏ ట్యాంకులకు నీరు అందుతుందనే వివరాలను తెలుసుకొని సరి చేసుకునే అవకాశం ఉందన్నారు. పనులు పూర్తి అయితే నీటి సమస్య తీరుతుందని, తరువాత ప్రతిరోజు త్రాగునీటిని సరఫరా చేసుకునే అవకాశం వస్తుందని పేర్కొన్నారు. ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించుకోవాలంటే గోరకల్లు రిజర్వాయర్ నుండి నీటిని సరఫరా చేసుకోవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేయబోతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి ఏఐటీయూసీ డిమాండ్

.17-2-2025 ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ గారికి ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి కేజీ రోడ్ హమాలి వర్కర్స్ నాయకులు నాఐ.చాంద్ భాష నా. చాంద్ భాష ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ం.బీసన్న, ఎ. నాగరాజు ఆత్మకూరు సిపిఐ తాలూకా కార్యదర్శి టి ప్రతాప్ , సూర్య నారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ కార్మికులను అప్కాస్ విధానాన్ని రద్దు చేయడం ఆశించదగ్గ విషయమని అయితే మున్సిపల్ కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలను అప్పజెప్పకుండా మున్సిపాలిటీ నేరుగా జీతాలు అందించే విధంగా మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్లో చేశారు పనిచేస్తున్నటువంటి మున్సిపల్ శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికుల కుటుంబాలకు వర్తింపజేయాలని ఈనెల 17వ తేదీ ఈరోజు నుండి మార్చి ఆరవ తేదీ వరకు దశలవారీగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ కార్మికుల సమస్యలపై ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపులో భాగంగా ఈరోజు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పి. దొరస్వామి ఎం. నందయ్య బి .రాజీవ్ ఏ. రుతమ్మ సి .శంకర్రావు వై. దానమయ్య కే బాబు జి. నరసింహుడు ఎం. శివ నారాయణ




# ఇంధన సంరక్షణ కోసం గ్యాస్ ఏజెన్సీల వాకథాన్

శ్రీకాకుళం(ప్రజా సమాచార్)ఫిబ్రవరి 17:ఇంధన సంరక్షణ ఆవశ్యకతను చాటిచెప్పేందుకు భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో "సాక్షం 2025" పేరిట శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో భారీ వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక భారత్ గ్యాస్ కార్యాలయం నుండి ఉదయం ప్రారంభమైన ఈ వాకథాన్ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగింది.ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్, హెచ్‌పి గ్యాస్, ఇండియన్ గ్యాస్ సంస్థల సిబ్బంది, డెలివరీ బాయ్స్, షోరూం సిబ్బంది, డిస్ట్రిబ్యూటర్లు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు సైతం ఉత్సాహంగా వాకథాన్ లో పాల్గొన్నారు.భారత్ గ్యాస్ టెరిటరీ మేనేజర్ వేణుగోపాల్, సేల్స్ ఆఫీసర్ సందీప్ మిశ్రా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇంధన పొదుపు యొక్క ప్రాముఖ్యతను వారు ఈ సందర్భంగా వివరించారు. సహజ వనరులు పరిమితంగా ఉంటాయని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు అన్నారు. ఈ వాకథాన్ విజయవంతం కావడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల్లో ఇంధన సంరక్షణపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు.



